మహబూబ్‌నగర్ వార్త

నాగర్‌కర్నూల్ / వనపర్తి / జోగులాంబ గద్వాల / నారాయణపేట





పోడు భూములపై గ్రామ సభలో అధికారులు

## పోడు భూములపై గ్రామ సభ..

**ఖిల్లాఘణపురం, నవంబర్ 18 ప్రభాతవార్త:** మండల కేంద్రంలోని గ్రామ పంచాయితీ కార్యాలయం ఆవరణలో శుక్రవారం పోడు భూములపై గ్రామ సభ నిర్వహించారు. ఈ సందర్భంగా తహసిల్దార్ భానుప్రకాస్ మాట్లాడుతూ అటవీశాఖ పరిధిలో సాగు చేసే భూములు మాత్రమే పోడు భూములుగా గుర్తిస్తున్నామని అన్నారు. రెవెన్యూ పరిధిలోని ప్రభుత్వ భూమి అటవీశాఖ పరిధిలోని భూములు వేరు వేరుగా ఉంటాయని అవగాహన కల్పించారు. పోరంబోకు భూములు పోడు భూముల కిందకి రావని అన్నారు. 25మంది దరఖాస్తులు మాత్రం పున:పరిశీలనకు పంపిస్తున్నామని అన్నారు. మిగిలిన దరఖాస్తులను తిరస్కరిస్తున్నట్లు తెలిపారు. ఓసీ, బీసీ, కమ్యూనిటీకి చెందిన రైతుల పోడు భూములు 75 సంవత్సరాల నుండి సాగు చేస్తూ సరైన పత్రాలు కలిగి ఉండాలని అన్నారు. ఎస్టీ కమ్యూనిటీ వారు గత 17సంవత్సరాల నుండి భూములు ఆధీనంలో ఉండాలని నిబంధన ఉన్నట్లు తెలిపారు. పోడు భూముల పై రైతులు ఎలాంటి ఆందోళన చెందవలసిన అవసరం లేదని అన్నారు. అర్హులైన లబ్దిదారులకు పోడు భూముల అనుమతి పత్రాలను అందజేస్తామని గుర్తు చేశారు. పోడు భూములపై రైతులు పలు సమస్యలను లేవనెత్తారు. రైతులకు న్యాయం చేసేలా కృషి చేస్తామని అధికారులు వివరించారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ సామ్యానాయక్, ఉపసర్పంచ్ యాదగిరి, ఫారెస్ట్ అసిస్టెంట్ రేంజర్ అధికారి బాస్కరాచారి, అటవీశాఖ బీట్ అధికారి నాగేంద్ర మండల టీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు రాళ్ల కృష్ణయ్య, బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి బుచ్చిబాబు గౌడ్, మాజీ సర్పంచ్ కృష్ణయ్య గౌడ్, పంచాయితీ కార్యదర్శి రవితేజ రెడ్డి, రైతులు తదితరులు పాల్గొన్నారు.



భవన నిర్మాణానికి భూమి పూజ చేస్తున్న దృశ్యం

# గడప గడపకు.. సంక్షేమ పథకాలు..

### -ఎమ్మెల్యే సమక్షంలో కాంగ్రెస్, బీజేపీ పార్టీల నాయకుల చేరికలు

**కల్వకుర్తి, నవంబర్ 18, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలో సీఎం కేసీఆర్ చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలు పార్టీలకతీతంగా గడపగడపకు చేరడాన్ని చూసి ప్రతిపక్ష పార్టీల నాయకులు టీఆర్ఎస్ పార్టీలో చేరుతున్నారని కల్వకుర్తి ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్ అన్నారు. శుక్రవారం కల్వకుర్తి పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో కల్వకుర్తి మండలం తుర్కలపల్లి గ్రామ సర్పంచ్ ఎల్లయ్య, పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షులు రామకృష్ణ, కార్యదర్శి శేఖర్‌గౌడ్‌ల ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ మండల యూత్ ప్రధాన కార్యదర్శి శివకృష్ణతో పాటు గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు, బీజేపీ నాయకులు 50 మంది వరకు టీఆర్ఎస్ పార్టీలో చేరారు. పార్టీలో చేరిన వారికి ఎమ్మెల్యే పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి స్వాగతించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ 76 సంవత్సరాల చరిత్రలో తెలంగాణలో ఎన్నడు అమలు కానీ సంక్షేమ పథకాలు అభివృద్ధి కేవలం 8 సంవత్సరాల్లోనే సీఎం కేసీఆర్ చేసి చూపించారన్నారు. పార్టీలో చేరిన వారికి పార్టీలో సముచిత స్థానం లభిస్తుందన్నారు. టీఆర్ఎస్ పార్టీ రూపాంతరం చెంది బీఆర్ఎస్ జాతీయ పార్టీగా మారి త్వరలో జరగనున్న రాజకీయాల్లో కీలకమైన పాత్ర పోషించనుందని, ప్రధానిగా సీఎం కేసీఆర్‌ను ప్రజలు అకాంక్షిస్తున్నారన్నారు. దేశంలో 18 బీజేపీ పాలిత రాష్ట్రాల్లో ఏ ఒక్క రాష్ట్రంలోనైనా తెలంగాణ సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నారా అని ప్రశ్నించారు. దేశంలో ప్రధాని మోడీ కులాలు, మతాల మధ్య విద్వేశాలను రెచ్చగొడుతూ ప్రజలను తప్పుద్రోవ పట్టిస్తున్నారని, ప్రజలు వారికి త్వరలోనే బుద్ధి చెప్పి తరిమివేయడం ఖాయమన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఎడ్మ సత్యం, వైస్ ఎంపీపీ గోవర్ధన్, పార్టీ పట్టణ అధ్యక్షులు బావండ్ల మధు, కౌన్సిలర్ సూర్యప్రకాష్‌రావు, బాలునాయక్, నాయకులు మనోహర్‌రెడ్డి, శ్రీనివాసులు, బన్నె శ్రీనివాసులు, వట్టె పు బాలయ్య, లింగం, కిశోర్ తదితరులు ఉన్నారు.



పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే

**భవన నిర్మాణానికి భూమి పూజ చేసిన ఎంపీ, ఎమ్మెల్యే**

కల్వకుర్తి మండలం పంజుగుల గ్రామంలో చంద్రశేఖర్ ఆజాద్ డ్రైవర్స్ యూనియన్ భవన నిర్మాణ కార్యక్రమానికి నాగర్‌కర్నూల్ ఎంపీ రాములు, ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్‌లు హాజరై భూమి పూజ చేసి నిర్మాణ పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆటో డ్రైవర్లు సంఘటితంగా ఉంటూ యూనియన్ భవనం నిర్మించుకోవడం చాలా సంతోషకరమన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ సామ మనోహర చెన్నకేశవ, వైస్ ఎంపీపీ గోవర్ధన్, గ్రామ సర్పంచ్ పద్మ అంజియాదవ్, ఉప సర్పంచ్ అంతిరెడ్డి, వార్డు సభ్యులు, జాగృతి నాయకులు గణేష్ తదితరులు ఉన్నారు.

## పోలీసు వాహనాలను తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ

**వనపర్తి ప్రతినిధి, నవంబర్ 18 ప్రభాతవార్త:** శుక్రవారం జిల్లా కేంద్రంలోని సాయుధ దళ కార్యాలయంలో జిల్లా ఎస్పీ కె.అ పూర్వరావు జిల్లాలోని అన్ని పోలీస్ స్టేషన్లకు సంబందించిన పోలీసు అధికారుల వాహనాలను తనిఖీ చేశారు. తనిఖీ చేస్తూ సంబందిత అధికారులకు వాహనాలను సక్రమంగా ఎటువంటి రిపేర్లు లేకుండా చూసుకోవాలని అధికారులకు ఆదేశించారు. పోలీస్ వాహనాలను క్రమం తప్పకుండా సర్వీసింగ్ చేస్తూ ఎలాంటి రిపేర్లు లేకుండా కండిషన్ ఉండే విధంగా చూసుకో వాలని ఆమె సూచించారు. ఈ కార్యక్రమంలో రిజర్వు ఇన్స్పెక్టర్‌లు వెంకటేష్, జగన్, రిజర్వ్ ఇన్స్పెక్టర్ వినోద్, పోలీసు సిబ్బంది ఉన్నారు.



పోలీసు వాహనాలను తనిఖీ చేస్తున్న జిల్లా ఎస్పీ అపూర్వరావు

## దళితుల జీవితాల్లో వెలుగు నింపే పథకమే దళిత బంధు:ఎమ్మెల్యే అబ్రహం

**అయిజ, నవంబర్18 ప్రభాతవార్త:** దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా తెలంగాణ రాష్ట్రంలో దళితుల జీవితాల్లో వెలుగులు నింపేందుకై ప్రవేశ పెట్టిన ఏకైక పథకంలో భాగంగా సెంట్రిన్ షాపును ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రతి నియోజకవర్గంలోని ఎస్సీల అభివృద్ధికై దళిత బంధు శరవేగంగా అమలవుతుందని దీంతో దళితుల జీవితాల్లో విప్లవాత్మక మార్పులు తెస్తాయని అన్నారు. దేశంలో ఎక్కడాలేని విధంగా దళితుల కోసం నేరుగా రూ.10లక్షలు అందిస్తున్న ప్రభుత్వం తమ ప్రభుత్వం అని అన్నారు. ఇప్పటికే దళితులకే కాకుండా అన్ని వర్గాలకు అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టిందని అన్నారు. అనంతరం మున్సిపాలిటీలో జరుగుతున్న పలు అభివృద్ధి పనులను పరిశీలించిన ఎమ్మెల్యే ఆ పనులు త్వరగా పూర్తి చేయాలని కాంట్రాక్టర్లు ఆదేశించారు. ఇందులో మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో నిర్మిస్తున్న 30 పడకల ఆసుపత్రి భవనాన్ని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో మాజీ సింగిల్‌విండో అధ్యక్షుడు సంకాపురం రాముడు, వివిధశాఖల చైర్మెన్లు, వైస్ చైర్మెన్లు, వివిధ గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీ లు, మున్సిపాలిటీ కౌన్సిలర్లు, టీఆర్ఎస్ నాయకులు అజయ్ అన్న సేవాదళం సభ్యులు పాల్గొన్నారు.



పనులను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే అబ్రహం

## ఈనెల19,20 తేదీల్లో జిల్లా వైజ్ఞానిక ప్రదర్శన కార్యక్రమం..

### డీఈఓ రవీందర్



సమావేశంలో మాట్లాడుతున్న డీఈఓ రవీందర్

**వనపర్తి ప్రతినిధి, నవంబర్ 18 ప్రభాతవార్త:** ఈనెల 19,20వ తేదీలలో జిల్లా వైజ్ఞానిక ప్రదర్శన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు విద్యార్థులు ఈ ప్రదర్శనను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా విద్యాశాఖాధికారి రవీందర్ శుక్రవారం తెలిపారు. ఈనెల 19,20వ తేదీలలో నిర్వహించనున్న 50వ జవహర్‌లాల్ నెహ్రూ వైద్య, గణిత, పర్యావరణ ప్రదర్శన కార్యక్రమానికి రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి, జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ భాష, జిల్లా పరిషత్ చైర్మెన్ లోక్‌నాథ్ రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరవుతారని ఆయన తెలిపారు. 19వ తేదీన ఉదయం 10గంటలకు జిల్లా వైజ్ఞానిక ప్రదర్శన కార్యక్రమం గోపాల్‌పేట, పెబ్బేరు, కొత్తకోట మండలాలలో ప్రారంభమవుతున్నదని ఆయన వివరించారు. ఈప్రదర్శనను చూడడానికి వనపర్తి మినహా, మిగతా మండలాల పాఠశాల విద్యార్థులు హాజరుకావాలని 20వ తేదీన వనపర్తి మండలంలోని పాఠశాలల విద్యార్థులు హాజరుకావాలని ఆయన సూచించారు. ప్రదర్శనలో దలచిన విద్యార్థులకు ఉదయం 7గంటల నుండి 11గంటల వరకు ఆర్టీసీ బస్టాండ్ నుండి ప్రత్యేక బస్సు సౌకర్యాన్ని ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు. విద్యార్థులు రాత్రి బస చేయడానికి బాలబాలికలకు ప్రత్యేక వసతిని కల్పించినట్లు ఆయన సూచించారు. విజేతలకు ఈనెల 20వ తేదీన సాయంత్రం 4గంటలకు ముగింపు కార్యక్రమం బహుమతుల ప్రదానం చేయనున్నట్లు ఆయన తెలిపారు. వైజ్ఞానిక ప్రదర్శన ప్రాంగణానికి కల్పనా చావలన ప్రాంగణమని నామకరణం చేసినట్లు ఆయన తెలిపారు. విద్యార్థులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా కమిటీలను ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు.



సమావేశానికి హాజరైన దృశ్యం

## ఆడపిల్ల ఎవరికి భారం కాదు..!

### అన్ని రంగాల్లో రాణిస్తున్న ఆడపిల్లలు.. రాష్ట్ర ఎక్సైజ్‌శాఖ మంత్రి డా.వి.శ్రీనివాస్ గౌడ్

**మహబూబ్‌నగర్, నవంబర్ 18 ప్రభాతవార్త:** ఆడపిల్ల ఎవరికి భారం కాదని, వారిని బాగా చదివించి ఉన్నత స్థానంలో నిలపాలని రాష్ట్ర ఎక్సైజ్, క్రీడలు, సాంస్కృతిక, పర్యాటక శాఖ మంత్రి డా.శ్రీనివాస్ గౌడ్ ను కోరారు. శుక్రవారం ఆయన మహబూబ్‌నగర్ జిల్లా హన్వాడ మండలం పల్లెమోని కాలనీ సమీపంలో ఏర్పాటు చేసిన మహాత్మ జ్యోతిబాపూలె తెలంగాణ బీసీ సంక్షేమ గురుకుల బాలికల పాఠశాలను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ గతంలో హన్వాడ మండంలో బాల్య వివాహాలు ఎక్కువగా జరిగాయని, దీనిని దృష్టిలో ఉంచుకొని హన్వాడ మండలంలో బాలికలకు రెండు గురుకుల పాఠశాలలను తీసుకువచ్చినట్లు ఆయన తెలిపారు. ఆడపిల్ల ఎవరికి భారం కాదని, చదువు, సంస్కారం నేర్పిస్తే భవిస్యత్తులో తల్లిదండ్రులను మగ పిల్లల కన్నా వారే బాగా చూసుకుంటారని అన్నారు. అందువల్ల ఆడపిల్లలను బాగా చదివించాలని, ఆడపిల్లలు ఏదైనా సాధించగలరని ప్రస్తుతం మెట్రో రైల్‌తో పాటు, విమానాలు నడపడమే కాక ఎంతో మంది ఉద్యోగాలు చేస్తున్నారని అన్నారు. అందరికి అందుబాటులోకి విద్యను తీసుకురావాలన్నదే తమ లక్ష్యమని, దీన్ని దృష్టిలో ఉంచుకొని హన్వాడ మండలాలనికి రెండు బీసీ పాఠశాలలు, ఒక ఎస్సీ పాఠశాల, ఒక కేజీబీవీ మొత్తం 4 హాస్టల్లను మండలానికి తీసుకురావడం జరిగిందని తెలిపారు. మండంలో 2నెలల్లో ప్రభుత్వ మహిళా జూనియర్ కళాశాలను ఏర్పాటు చేస్తామని తెలిపారు. హన్వాడ మండలాన్ని అన్నీ రంగాల్లో అభివృద్ధి చేస్తామని, క్రీడా మైదానాన్ని ఏర్పాటు చేస్తామని ఇది వరకే 300 ఎకరాలలో ఫుడ్ పార్కు ఏర్పాటు కు చర్యలు చేపట్టామని, 350 కోట్లు హన్వాడ నుండి భూత్పూరు వరకు బైపాస్ రహదారి నిర్మాణాన్ని చేపట్టినట్లు వెల్లడించారు. తాండాలకు కొత్త రహదారులను తీసుకువస్తామని, పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకం పూర్తి అయితే హన్వాడ మండలంలోని అన్ని చెరువులు నింపి సస్యశ్యామలం చేస్తామని తెలిపారు. జిల్లా పరిషత్ చైర్మెన్ స్వర్ణ సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ ఏర్పడిన తరువాత ఎంతో అభివృద్ధి వచ్చిందని, ముఖ్యంగా మహబూబ్‌నగర్ జిల్లాలో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టినట్లు ఆయన వెల్లడించారు. రాష్ట్ర బీసీ సంక్షేమ గురుకుల పాఠశాల సెక్రటరీ మల్లయ్య బట్టు మాట్లాడుతూ తెలంగాణ రాకపూర్వం రాష్ట్రంలో కేవలం 19 బీసీ గురుకుల పాఠశాలలు మాత్రం ఉండేవని, ఇప్పుడు వాటి సంఖ్య 310కి చేరిందని తెలిపారు. 6వేల మంది విద్యార్థుల నుండి 1లక్ష60వేల మంది విద్యార్థులకు సంఖ్య పెరిగిందని వెల్లడించారు. జిల్లా బీసీ సంక్షేమ అధికారిని ఇందిరా, హన్వాడ ఎంపీపీ బాలరాజు, జడ్పీటీసీ విజయనిర్మల రమణారెడ్డి, సర్పంచులు వెంకటమ్మ, సత్యమ్మ, వెంకన్న, తహసిల్దార్ బక్క శ్రీనివాసులు, ఎంపీడీఓ ధనుంజయ్ గౌడ్, మాజీ జడ్పీటీసీ కరుణాకర్ గౌడ్, నరేందర:, పాఠశాల ప్రిన్సిపల్ రవి ప్రకాష్, స్థల దాత బాలమణి, తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న ఎక్సైజ్‌శాఖ మంత్రి శ్రీనివాస్ గౌడ్

## వికలాంగుడికి స్కూటీని అందజేసిన మంత్రి శ్రీనివాస్‌గౌడ్

**మహబూబ్‌నగర్, నవంబర్ 18 ప్రభాతవార్త:**

**గిఫ్ట్ ఏ స్మైల్ లో భాగంగా హన్వాడ మండలం కారం తాండాకు చెందిన దివ్యాంగుడు హరియా నాయక్ కు పల్లెమోనితాండా బీసీ గురుకులం వద్ద ఏర్పాటు చేసిన ఓ కార్యక్రమంలో స్కూటీని మంత్రి డా.వి.శ్రీనివాస్ గౌడ్ అందజేశారు.**



## అనగారిన దళితుల అభివృద్ధికై దళితబంధు...

### -ఎంపీ పోతుగంటి రాములు, ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్

**కల్వకుర్తి, నవంబర్ 18, ప్రభాతవార్త:** ఎన్నో ఏళ్ల నుంచి వివక్షతకు గురై ఆర్థికంగా వెనుకబాటు కు గురైన దళిత సోదరుల ను అభివృద్ధి పరిచి ఆర్థికం గా బలోపేతం చేయడానికే రాష్ట్ర ముఖ్యమంత్రి మానస పుత్రిక దళితబంధు పథకా న్ని ప్రవేశ పెట్టారని ఎంపీ పోతుగంటి రాములు, ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్ అన్నారు. శుక్రవారం చార కొండ మండలం జూపల్లి, జెపల్లి గ్రామాల్లో జిల్లా జెడ్పీవైస్ చైర్మన్, చారకొం డ మండల జెడ్పీటీసీ ఠాకూర్ బాలాజీసింగ్ అధ్య క్షతన ఏర్పాటు చేసిన దళితబంధు పథకం క్రింద మంజూరైన వాహనాల లబ్ధిదారుల పంపిణీ కార్యక్రమానికి ఎంపీ పోతుగంటి రాములు, ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్‌లు ముఖ్య అతిథులుగా హాజరై అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దళితులు నిరాధారణకు గురై ఆర్థికంగా, సామాజికంగా వెనుకబాటు తనానికి గురయ్యారని, వారి స్థితిగతులను మార్చడానికే రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు దళితబంధు రూపంలో హక్కును కల్పించి ఆదుకుంటున్నారని వారు పేర్కొన్నారు. ముఖ్యమంత్రి మానసపుత్రిక దళితబంధు పైలెట్ ప్రాజెక్టుగా రాష్ట్రంలో 4 మండలాలను ఎంపిక చేసి అందులో చారకొండ మండలం ఉండటం విశేషమన్నారు. అవకాశం కల్పిస్తే కష్టపడి పనిచేసి ఆర్థికంగా బలోపేతం కావడంతో పాటు మరికొంత మందికి ఉపాధి కల్పిస్తారని భావించి దళితబంధు పథకాన్ని ప్రవేశ పెట్టారన్నారు. రైతుబంధు, దళితబంధు, ఉచిత విద్యుత్ పథకాలు దేశానికే ఆదర్శంగా నిలుస్తునా న్నయన్నారు. అంతకు ముందు అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఆయా మండలాల ప్రజా ప్రతినిధులు తదితరులు ఉన్నారు.



అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న దృశ్యం

## షూటింగ్ బాల్ అసోసియేషన్ క్రీడలు ప్రారంభం..

### ముఖ్య అతిథిగా మక్తల్ సీఐ సీతయ్య

**నారాయణపేట ప్రతినిధి, నవంబర్ 18 ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర షూటింగ్ బాల్ అసోసియేషన్ ఆదేశాల మేరకు శుక్రవారం నారాయణపేట జిల్లా షూటింగ్ బాల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మక్తల్ మినీ స్టేడియం గ్రౌండ్‌లో జిల్లా స్థాయి మహిళలు, పురుషుల సీనియర్ షూటింగ్ బాల్ ఎంపికలను నిర్వహించడం జరిగింది. జిల్లా స్థాయి షూటింగ్ బాల్ ఎంపికలను మక్తల్ సీఐ సీతయ్య ముఖ్య అతిథిగా విచ్చేసి క్రీడాకారులను పరిచయం చేసుకొని క్రీడా ఎంపికలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడల వలన సంపూర్ణ ఆరోగ్యం, మానసిక ఉల్లాసం, శారీరక ధృదత్వం కలుగుతాయని యువతి, యువకులు క్రీడల్లో పాల్గొంటే ఉద్యోగ అవకాశాలు స్పోర్ట్స్ కోటాలో లభిస్తాయని ఆయన తెలిపారు. బి.గోపాలం మాట్లాడుతూ జిల్లా స్థాయిషూటింగ్ బాల్ ఎంపికలో 30మంది యువతీ, యువకులు విద్యార్థులు పాల్గొన్నారు. ఈ క్రీడలలో క్రీడా నైపుణ్యతను ప్రదర్శించిన క్రీడాకారులను డిసెంబర్ మొదటి వారంలో హనుమకొండలో జరుగు రాష్ట్రస్థాయి క్రీడలకు పంపుతామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర షూటింగ్ బాల్ అసోసియేషన్ బాల్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడు బి.గోపాలం, జిల్లా గౌరవా అధ్యక్షుడు తాన్‌సింగ్, పీడీ విజేందర్ రెడ్డి, నిర్వహణ కార్యదర్శులు అమ్రేష్ విష్ణువర్ధన్ రెడ్డి, రమేష్ కుమార్, దామోదర్, బీ.రూప, పీఈటీలు బి.పుష్ప, ఎం.రాజేశ్వరి, శ్రీవాణి, రమణమ్మ, మంజునాథ్, షబానా, లక్ష్మీ, అలీసెర్, శ్రీలత, రామక1ష్ణ పాల్గొన్నారు.



షూటింగ్‌బాల్ క్రీడలను ప్రారంభిస్తున్న సీఐ సీతయ్య

## రైతు కష్టం తెలిసిన వ్యక్తి సీఎం కేసీఆర్
### -కల్వకుర్తి ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్



వరి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్

**వెల్దండ, నవంబర్ 18, ప్రభాతవార్త:** సీఎం కేసీఆర్ రైతు కష్టం తెలిసిన వ్యక్తి కావడంతోనే అన్నదాతకు వెన్నుదండుగా నిలుస్తున్నారని ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్ అన్నారు. వెల్దండ మండల కేంద్రంలోని పీఏసీఎస్ కార్యాలయఆవరణలో సింగిల్‌విండో చైర్మన్ జూపల్లి భాస్కర్‌రావు, వెల్దండ మండల టీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, వెల్దండ గ్రామ సర్పంచ్ యెన్నం భూపతిరెడ్డి, జెడ్పీటీసీ విజితారెడ్డి, ఎంపీపీ విజయ జైపాల్‌నాయక్‌లతో కలిసి ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్ కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు పండించిన పంటలను దళారులు లేకుండా ప్రభుత్వమే కొనుగోలు చేసి వారి ఖాతాల్లో డబ్బులు జమ చేస్తూ రైతులకు భరోసా కల్పిస్తున్నామన్నారు. వ్యవసాయ అనుబంధ సంస్థలకు తెలంగాణ పుట్టినిల్లుగా నిలుస్తుందని, రైతులు పండించిన ప్రతి గింజను కొనుగోలు చేస్తామన్నారు. వెల్దండ మండల పరిధిలో 6 గ్రామాల్లో పీఎసీఎస్ సహకార సంఘం ద్వారా కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నామన్నారు. కేంద్ర ప్రభుత్వానికి వరి కొనుగోలు బాధ్యత ఉన్నప్పటికి తెలంగాణ వడ్లను కొనుగోలు చేయకుండా కేంద్ర ప్రభుత్వం కొర్రిలు పెడుతూ రాష్ట్ర ప్రభుత్వ రైతాంగానికి ఇబ్బందులు కలిగిస్తుందన్నారు. సీఎం కేసీఆర్ రూ.35వేల కోట్లను తీసుకొచ్చి రైతులు పండించిన చివరి పంట వరకు కొనుగోలు చేసేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. కార్యక్రమంలో ఏఓ మంజుల, ఎంపీటీసీ మోతిలాల్‌నాయక్, గుత్తి వెంకటయ్య, సర్పంచ్ దార్లకుమార్, ఉప సర్పంచ్ నర్సింహ్మా ముదిరాజ్, డైరెక్టర్లు రాజేందర్‌రెడ్డి, నాగులునాయక్, వెంకటయ్యగౌడ్, రాజేందర్‌రెడ్డి, సంతోష, గండయ్య, నరేష్, నిరంజన్, జంగయ్య, రాఘవేందర్‌రెడ్డి, శేఖర్, గోపాల్‌నాయక్, భీమయ్యగౌడ్, తదితరులు ఉన్నారు.

## హెల్త్ భవన నిర్మాణానికి అందరు సహకరించాలి



చిన్నమందడిలో హెల్త్ భవన నిర్మాణానికి భూమిని పరిశీలిస్తున్న తహసీల్దార్ సంధ్య

**పెద్దమందడి, నవంబర్ 18 ప్రభాతవార్త:** హెల్త్ భవన నిర్మాణానికి అందరు సహకరించాలని తహసిల్దార్ సంధ్య అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని చిన్నమందడి గ్రామానికి తహసిల్దార్ సంధ్య సరందర్శించారు. గ్రామానికి హెల్త్ భవనం నిర్మాణానికి అడ్డుకోవడంతో సమాచరం ఇవ్వడంతో గ్రామాన్ని సందర్శించి హెల్త్ భవనం నిర్మానానికి కావలసిన భూమిని అక్కడ దగ్గర ఉండి అక్కడ ఉన్న పశువుల కొట్టాలను ఏర్పాటు చేసి తొలగించారు. ఈ సందర్భంగా తహసిల్దార్ మాట్లాడుతూ గ్రామ ఆరోగ్యం కోసమే ప్రభుత్వం హెల్త్ భవనం మంజూరు చేయడం జరిగిందని భవన నిర్మాణం కోసం అందరు సహకరించాలని తహసిల్దార్ సంధ్య సూచించారు. ప్రభుత్వ భూములు ఎవరు ఆక్రమించరాదని చట్టరిత్యానేరమని అన్నారు. వారితో పాటు ఎంపీడీఓ అబ్జలుద్దీన్, ఎస్సై హరిప్రసాద్, స్థానిక సర్పంచ్ సూర్యచంద్రా రెడ్డి, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రతి మొక్కను బతికించుకునే బాధ్యత అందరిది
### ● చెట్టు చెట్టు నీరు కార్యక్రమంలో పాల్గొన్న ఎంపీడీఓ అఫ్జల్



**పెద్దమందడి, నవంబర్18 ప్రభాతవార్త:** పెద్దమందడి మండల పరిధిలోని బలిజపల్లి, జంగమాయ పల్లి, పామిరెడ్డిపల్లి, చీకరిచెట్టు తాండ గ్రామాలలో శుక్రవారం చెట్టుచెట్టు నీరు కార్యక్రమంలో ఎంపిడీఓ అఫ్జల్ పాల్గొన్నారు. రోడ్డుకు ఇరువైపులా మొక్కలకు నీరు పట్టారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ అఫ్జలుద్దీన్ మాట్లాడుతూ ప్రతి మొక్కకు నీరు పట్టి మొక్కలను పెంచే బాధ్యత మనందరిదని అన్నారు. హరితహారంలో నాటిన మొక్కలను బ్రతి కించుకోవాలని అన్నారు. మొక్కల వలన అనేక లాభాలు ఉన్నాయని అన్నారు. మొక్కలు చెట్లుగా తయారై మంచి వాతావరణం తయారైతుందని అన్నారు. గాలి, మొక్కల వలన వర్షాలు పడతా యని అన్నారు. మానవులతో పాటు పక్షులకు, జంతు వులకు చెట్ల వలన గాలి ప్రశాంత వాతావరం ఉంటుందని అన్నారు. ప్రభుత్వం ప్రతి స్పందంగా హరితహారంలో మొక్కలు ప్రతి సంవత్సరం నాటుతున్నారని మొక్కలను బ్రతికించుకునే బాధ్యత అందరిదని అన్నారు. అదే విధంగా తెలంగాణ క్రీడా ప్రాంగణం పనులను పరిశీలించారు. ఆయా గ్రామాల సర్పంచులు పంచాయితీ కార్యదర్శులు పాల్గొన్నారు.

## ద్విచక్ర వాహనాన్ని ఢీ కొట్టిన కంటైనర్..
### భార్య మృతి, భర్తకు తీవ్ర గాయాలు



ప్రమాదంలో మృతి చెందిన రాధ

**వనపర్తి ప్రతినిధి, నవంబర్ 18 ప్రభాతవార్త:** కొత్తకోట పట్టణ సమీపంలోని మదర్ తెరిస్సా జంక్షన్ వద్ద 44వ జాతీయ రహదారిపై శుక్రవారం మధ్యాహ్నం ద్విచక్ర వాహనాన్ని కంటైనర్ ఢీకొట్టగా భార్య అక్కడిక్కడే మృతి చెందగా భర్తకు తీవ్ర గాయాలు అయినట్లు ఎస్సై నాగశేఖర్ రెడ్డి తెలిపారు. ఎస్సై తెలిపిన వివరాల ప్రకారం హైదరాబాద్ నుండి కర్నూలు వైపు వెళ్తున్న కంటైనర్ కొత్తకోట మదర్ తెరిస్సా బైపాస్ రోడ్డు వద్దకు రాగానే కర్నూలు వైపు నుండి కొత్తకోట కు ద్విచక్ర వాహనంపై భార్యభర్తలు వస్తుండగా కంటైనర్ ద్విచక్ర వాహనాన్ని ఢీ కొట్టింది. దీంతో భార్య అక్కడిక్కడే మృతి చెందగా భర్త తీవ్రంగా గాయపడి 108 అంబులెన్సు ద్వారా వనపర్తి ఏరియా ఆసుపత్రికి తరలించారు. మీరు కొత్తకోట సమీపంలోని దాబాను నడుపుతున్నట్లు సమాచారం. వారు గద్వాల్ పట్టణానికి చెందిన రాధ(48) సంవత్సరాలు, వెంకట్‌రామ్ నాయక్ తీవ్ర గాయాలు కాగా ఏరియా ఆసుపత్రి నుండి మెరుగైన వైద్యం కోసం హైదరాబాద్ కు తరలించారు. గత 15రోజుల క్రితం కదుకుంట్ల స్టేజీ వద్ద ఒక దాబాను అద్దెకు తీసుకొని నడిపేందుకు సిద్దమవుతుండగా కొత్తకోటకు పని నిమిత్తం స్కూటీ పై వస్తుండగా ఈ ప్రమాదం చోటుచేసుకుంది. మృతి చెందిన రాధకు ఇద్దరు కుమార్తెలు ఉన్నారు.

## నేడు జిల్లా వైజ్ఞానిక సదస్సు

**వనపర్తి ప్రతినిధి, నవంబరు 18 ప్రభాతవార్త:** నేడు ఉదయం 10.30 గం.లకు సూర్యచంద్ర పాఠశాలలో జిల్లా వైజ్ఞానిక ప్రదర్శన కార్యక్రమం నిర్వహించనున్నట్లు జిల్లా విద్యాశాఖ అధికారి రవిందర్ తెలిపారు. ఈ ప్రదర్శన ప్రారంభ కార్యక్రమానికి రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి నిరంజన్‌రెడ్డి, జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ బాషా, జిల్లా పరిషత్ ఛైర్మన్ ఆర్. లోక్‌నాథ్‌రెడ్డిలు ముఖ్య అతిథులుగా హాజరవుతున్నారని తెలిపారు.

## బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం



**ఇటిక్యాల, నవంబరు 18 ప్రభాత వార్త:** అలంపూర్ నియోజకవర్గంలోని ఇటిక్యాల మండలం, వల్లూరు గ్రామంలో బిసి కాలనీకి చెందిన చిన్న కూర్మావతి దుకాణం నిన్న విద్యుత్ సర్క్యూట్‌తో అగ్ని ప్రమాదానికి గురైంది. విషయం తెలుసుకున్న అలంపూర్ బిఆర్ఎస్ యువజన నాయకులు ఆర్.కిశోర్ వారి ఇంటికి వెళ్లి వారిని పరామర్శించి వారికి ఆర్థిక సహాయం, నిత్యావసర సరుకులను అందజేశారు. అనంతరం బాధితురాలికి ఒంటరి మహిళా పెన్షన్, ప్రభుత్వం తరపున సహాయ సహకారాలు అందిస్తామని తెలిపారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ గిడ్డరెడ్డి, వేణుగోపాల్ నాయుడు, ప్రభాకర్, సుంకన్న, ఆర్. ఆనందం, ఎస్. నాగన్న, ఆర్. కిశోర్, ముని, గోపాల్, గంగాధర్, మద్దిలేటి, బోయ తిమ్మన్న, వెంకట్‌రాములు, గోపి, దేవదాసు, బచ్చన్న, మొగన్న, భూపాల్, మహేష్, శ్రీను, రాజగోపాల్, చంద్రు తదితరులు పాల్గొన్నారు.

# రాబోయేది డబుల్ ఇంజన్ సర్కారే
### ● కేంద్ర భారీ పరిశ్రమల శాఖ మంత్రి మహేందర్ నాథ్ పాండే

**కల్వకుర్తి, నవంబర్18, ప్రభాతవార్త:** కల్వకుర్తి పట్టణంలోని పద్మశాలి భవనంలో బీజేపీ పార్టీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వర్తక, వ్యాపార, వాణిజ్య పరిశ్రమల యజమానులతో ముఖాముఖి కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కేంద్ర భారీ పరిశ్రమల శాఖ మంత్రి మహేందర్ నాథ్ పాండే ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. రాబోవు కాలంలో డబుల్ ఇంజన్ సర్కార్ రాబోతుందని, కేంద్రంలో మోడీ పాలన, రాష్ట్రంలో బీజేపీ ప్రభుత్వం కావాలని ప్రజలు, రైతులు, యువకులు, వ్యాపారవేత్తలు, సబ్బండ వర్గాలు కోరుకుంటున్నారని ఆయన పేర్కొన్నారు. ముందుగా పలు వ్యాపార పరిశ్రమల యజమానులు తమ తమ సమస్యలను కేంద్రమంత్రి దృష్టికి తీసుకొచ్చారు. పారబాయిల్డ్ రైస్ మిల్లులకు పూర్తి స్థాయిలో అవకాశమివ్వాలని రైస్ మిల్లర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు జూలూరి రమేష్‌బాబు కోరారు. అదే విధంగా పరిశ్రమలు కల్వకుర్తి నియోజకవర్గంలో చాలా ఉన్నాయని, వాటికి చేయూతనివ్వాలని, చేనేత వస్త్రాలపై జీఎస్టీ ఎత్తి వేయాలని కోరారు. దానికి సంబంధిత కేంద్ర మంత్రుల దృష్టికి విషయాన్ని తీసుకెళ్లి కృషి చేస్తానన్నారు. ఉమ్మడి పాలమూరు జిల్లాలో పార్లమెంట్ స్థానాల్లో, నియోజకవర్గాల్లో బీజేపీకి మద్ధతుగా నిలువాలని కోరారు. అనంతరం మంత్రిని అన్ని వ్యాపార, పార్టీల నాయకులు శాలువాలతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు సుధాకర్‌రావు, బీసీ కమీషన్ మాజీ సభ్యులు తల్లోజ ఆచారి, రాష్ట్ర నాయకురాలు బంగారు శృతి, బీజేపీ నియోజకవర్గ కన్వీనర్ యెన్నం శేఖర్‌రెడ్డి, జిల్లా నాయకులు రిలీఫ్‌చారి, నాయకులు దుర్గప్రసాద్, నర్సింహ్మా, కృష్ణగౌడ్, రాఘవేందర్‌గౌడ్, రవిగౌడ్, నిరంజన్‌గౌడ్, విజయ్, పర్వతాలు, కృష్ణారెడ్డి, బాలస్వామి, నరేష్‌చారి, రాజేందర్, జంగయ్య యాదవ్, వ్యాపార వేత్తలు కల్వ మనోహర్, కుమార్, రాంరెడ్డి, ఎల్లయ్య తదితరులు ఉన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న కేంద్ర భారీ పరిశ్రమల శాఖ మంత్రి మహేందర్ నాథ్ పాండే

*కేంద్ర భారీ పరిశ్రమల శాఖ మంత్రి మహేందర్ నాథ్ పాండేకు ఘన సన్మానం..*



కేంద్ర భారీ పరిశ్రమల శాఖ మంత్రి మహేందర్ నాథ్ పాండేను సన్మానిస్తున్న దృశ్యం

కల్వకుర్తి పట్టణంలోని పద్మశాలి భవనంలో బీజేపీ పార్టీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వర్తక, వ్యాపార, వాణిజ్య పరిశ్రమల యజమానులతో నిర్వహించిన ముఖాముఖి కార్యక్రమానికి హాజరైన కేంద్ర భారీ పరిశ్రమల శాఖ మంత్రి మహేందర్ నాథ్ పాండేను జిల్లా రైస్ మిల్లర్ల అసోసియేషన్ అధ్యక్షులు జూలూరి రమేష్‌బాబు, వ్యాపారవేత్తలు మర్యాద పూర్వకంగా కలిసి పూలమాలలు, శాలువాలతో ఘనంగా సన్మానించి పుష్పగుచ్ఛాన్ని అందించారు. పారబాయిల్డ్ రైస్ మిల్లులకు పూర్తి స్థాయిలో అవకాశమివ్వాలని రైస్ మిల్లర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు జూలూరి రమేష్‌బాబు కోరారు. సన్మానించిన వారిలో వ్యాపార వేత్తలు, రైస్ మిల్లర్స్ అసోసియేషన్ సభ్యులు తదితరులు ఉన్నారు.

*ఇండస్ట్రీయల్ కారిడార్ ఏర్పాటు చేయాలని కేంద్ర మంత్రికి వినతి..*

వర్తక, వ్యాపార, వాణిజ్య పరిశ్రమల యజమానులతో నిర్వహించిన ముఖాముఖి కార్యక్రమానికి విచ్చేసిన కేంద్ర భారీ పరిశ్రమల శాఖ మంత్రి మహేందర్ నాథ్ పాండేన్ బీసీ సబ్‌ప్లాన్ సాధన కమిటీ తాలూకా అధ్యక్షులు రాజేందర్ ఆధ్వర్యంలో సభ్యులు మర్యాద పూర్వకంగా కలిసి వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇండస్ట్రీయల్ కారిడార్ ఏర్పాటు చేసి కేంద్ర సబ్సిడీ లు ఇవ్వాలని, బీసీ యువతకు లోన్లు ఇచ్చి యువతను వ్యాపార రంగాల్లో రాణించేందుకు ప్రోత్సహించాలన్నారు. వినతి పత్రం అందించిన వారిలో గోపాల్, రమేష్‌చారి, గంగాధర్‌చారి, సోమాజీ, సదానందంగౌడ్, పాండు, రాజు, సాగర్ తదితరులు ఉన్నారు.



కేంద్ర మంత్రికి వినతి పత్రం అందజేస్తున్న బీసీ సబ్‌ప్లాన్ సాధన కమిటీ సభ్యులు

# మన ప్రాంత అభివృద్ధి కోసం కలిసి పనిచేద్దాం...
### - ఐక్యత ఫౌండేషన్ ఛైర్మన్, ఎన్ఆర్ఐ సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి

**వెల్దండ, నవంబర్ 18, ప్రభాతవార్త:** మన ప్రాంత అభివృద్ధి కోసం కలిసి పనిచేద్దామని ఐక్యత ఫౌండేషన్ ఛైర్మన్, ఎన్ఆర్ఐ సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి అన్నారు. వెల్దండ మండల పరిధిలోని బండోనిపల్లి, పల్గుక్రింది తాండల్లో శుక్రవారం ఐక్యత ఫౌండేషన్ ఛైర్మన్, ఎన్ఆర్ఐ సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి పర్యటించి ప్రజల యొక్క సమస్యలను అడిగి తెలుసుకున్నారు. గ్రామాలకు విచ్చేసిన ఐక్యత ఫౌండేషన్ ఛైర్మన్, ఎన్ఆర్ఐ సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డికి సర్పంచ్ అంజయ్య ఆధ్వర్యంలో పూలమాలలు, శాలువాలతో ఘనంగా సన్మానించి గ్రామంలోని సమస్యలను రాఘవేందర్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లారు. ఈ సందర్భంగా గ్రామంలోని సమస్యలను పరిష్కరించుకొని బండోనిపల్లిని అభివృద్ధి పథంలో నడిపిద్దామన్నారు. బండోనిపల్లి హనుమాన్ దేవాలయానికి రూ.2లక్షలు, చెన్నకేశవ దేవాలయానికి రూ.2లక్షలు, పోచమ్మ ఆలయానికి రూ.50వేలు, ఈదమ్మ ఆలయానికి రూ.50వేలు, వాటర్ ప్లాంట్, పాఠశాలకు క్రీడా సామాగ్రి, యువతకు క్రికెట్



సమావేశంలో మాట్లాడుతున్న ఐక్యత ఫౌండేషన్ ఛైర్మన్, ఎన్ఆర్ఐ సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి

ప్రజలందరు ఐక్యంగా ఉండి అభివృద్ధిని సాధించుకుందామని, హైదరాబాద్‌కు కూతవేటు దూరంలో ఉన్న మన ప్రాంతం వెనుకబడి ఉందని, అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకు ప్రజల సహకారంతో కృషి చేస్తానని తెలిపారు. చైర్మన్ రాఘవేందర్‌రెడ్డి తరుపున మర్రిగుంతతండ, నగరగడ్డ తాండ, గుండాల ఏకలవ్య విద్యాలయంలో టెన్నిస్ బాల్ క్రీడా సామాగ్రితో పాటు క్రికెట్ కిట్‌ను ఫౌండేషన్ సభ్యులు సురేష్‌రెడ్డి అందించారు. పోచమ్మగడ్డ తాండలోని ప్రాథమిక పాఠశాలకు వాటర్ ఫిల్టర్‌ను అందించారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ పాండునాయక్, మాజీ ఎంపీటీసీ శంకరయ్య, గ్రామస్తులు శ్రీనివాస్‌రెడ్డి, వెంకట్‌రెడ్డి, తిరుపతినాయక్, రవి, సరేందర్, పౌండేషన్ సభ్యులు రమేష్‌నాయక్, తిరుపతి, చంద్రశేఖర్, కొండలునాయక్, మహేష్, భాస్కర్ తదితరులు ఉన్నారు.

## ఆత్మకూరు అభివృద్ధికి అధికారులు అంకితభావంతో పనిచేయాలి
### జడ్పీ ఛైర్మన్ లోక్‌నాథ్‌రెడ్డి, మక్తల్ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డి

**వనపర్తి ప్రతినిధి, నవంబర్ 18 ప్రభాతవార్త:** ఆత్మకూరు మండల అభివృద్ధికి అన్ని శాఖల అధికారులు అంకితభావంతో పని చేయాలని జడ్పీ చైర్మెన్ లోక్‌నాథ్ రెడ్డి, మక్తల్ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి పిలుపునిచ్చారు. మండల సర్వసభ్య సమావేశం శుక్రవారం ఉదయం ఎంపీపీ బంగారు శ్రీనివాసులు అధ్యక్షతన జరగగా జిల్లా పరిషత్



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డి



చైర్మెన్ లోక్‌నాథ్ రెడ్డి, మక్తల్ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి, వనపర్తి అదనపు కలెక్టర్ ఆశీశ్ సంగ్వాన్, జడ్పీటీసీ శివరంజని, వైస్ ఎంపీపీ కోటేష్, మార్కెట్ చైర్మెన్, ఎంపీటీసీలు, సర్పంచులు, తహసిల్దార్, ఎంపీడీఓ, జిల్లా, మండల స్థాయి అధికారులు, గ్రామ కార్యదర్శులు, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ ఎజెండాను చదివి వినిపంచారు. అనంతరం ఆయా శాఖలకు చెందిన అధికారులు వారి ప్రగతి నివేదికలు సభకు వివరించారు.

## వరి కొనుగోలు కేంద్రాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలి
### ● ఎంపీ పోతుగంటి రాములు



వరి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఎంపీ రాములు

**కల్వకుర్తి, నవంబర్ 18, ప్రభాతవార్త:** రైతులు అహర్నిశలు కష్టపడి పంట చేతికి వచ్చిన సమయంలో దళారుల మాట నమ్మి మోసపోవద్దని, ప్రతి రైతును లక్షాధికారి చేయడమే లక్ష్యంగా ప్రభుత్వం ముందుకు సాగుతుందని ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ పేర్కొన్నారు. శుక్రవారం కల్వకుర్తి మండలం గుండూర్ గ్రామంలో తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో చేపట్టిన వడ్ల కొనుగోలు కేంద్రాన్ని పీఏసీఎస్ చైర్మన్ తలసాని జనార్ధన్‌రెడ్డితో కలిసి ఎంపీ పోతుగంటి రాములు ప్రారం భించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సీఎం కేసీఆర్‌కు రైతు కష్టాలు తెలిసిన వ్యక్తిగా, రాష్ట్రంలో రైతు బలోపేతం దిశగా ఎన్నో సంస్కరణలు చేపట్టి వారు పరిపుష్టిగా అభివృద్ధి చెందేందుకు కృష్ణా, గోదావరిని అనుసంధానం చేసి సాగునీటి కాల్వల ద్వారా కోటి ఎకరాలకు నీరందించడమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నారన్నారు. అప్పుల ఊబిలో రైతులు చిక్కుకోకుండా దేశంలో మొట్ట మొదటిసారిగా రైతుబంధు పథకం కల్పించి ఎకరాకు రూ.5వేల పంట సహాయం అందిస్తున్న ఘనత సీఎం కేసీఆర్‌కే దక్కిందన్నారు. రైతు కోరిక మేరకు సింగిల్‌విండో కార్యాలయంలో వరి కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని, ఈ సంవత్సరం రెట్టింపు కొనుగోలు చేస్తామన్నారు. రైతులు దళారులను నమ్మి మోసపోకుండా ప్రభుత్వం ఏర్పాటు చేసిన వరి కొనుగోలు కేంద్రంలో వరిని విక్రయించి రైతులు లబ్ధి పొందాలని ఆయన సూచించారు. కార్యక్రమంలో సింగిల్‌విండో డైరెక్టర్లు, ప్రజా ప్రతినిధులు, రైతులు తదితరులు ఉన్నారు.

## టీఆర్ఎస్‌లో చేరిన కాంగ్రెస్, బీజేపీ నాయకులు

**నారాయణపేట ప్రతినిధి, నవంబర్ 18 ప్రభాతవార్త:** నారాయణపేట ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ధన్వాడ మండలం చెర్లపల్లి గ్రామానికి చెందిన 40మంది కాంగ్రెస్, బీజేపీ పార్టీలకు చెందిన నాయకులు, యువకులు తెరాస లో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్ సారథ్యంలో ప్రగతి రథం నడుస్తున్న తెలంగాణ దేశంలో అనేక రాష్ట్రాలకు ఆదర్శంగా నిలవడం మనకెంతో గర్వకారణమని, ప్రతిపక్షాలు మనుగడ కోసమే ప్రభుత్వం పై చౌక వారి విమర్శలు చేయడం వారి విజ్ఞతక వదిలేస్తున్నామని గత 50ఏళ్లతో పోల్చితే కేవలం 7ఏళ్లలో చేసి చూపిన ప్రజా సంక్షేమమే మా కమిట్మెంట్ కు కొలమానమని పేర్కొన్నారు. మేము అన్ని వేళలా ప్రజల వెంట ఉన్నము, ఎప్పటికీ ఉంటామని ఎమ్మెల్యే అన్నారు. ప్రజలే మాకు బలం, ధైర్యం, ఏండ్లకేండ్లు వెనుకబడిన నారాయణపేట నియోజకవర్గం వర్గాన్ని ఒక్కొక్కటిగా అధికమిస్తూ సమూలాభివృద్ధి కొరకు ఒక విజన్‌తో ముందుకెళ్తున్నామని అన్నారు.



ఎమ్మెల్యే సమక్షంలో టీఆర్ఎస్‌లో చేరుతున్న యువకులు, నాయకులు

వ్యవసాయమే ప్రధాన పాలనగా దృష్టిగా సారించి, రైతుల సంక్షేమం వారి అభివృద్ధి కొరకు నిత్యం కృషి చేస్తున్నామని అన్నారు. కొన్ని ప్రతిపక్షాలు కావాలనే ప్రభుత్వం పై చేసే అసత్య ప్రచారాలతో ప్రజలను రెచ్చగొట్టే పనికి పూనుకోవడం అభివృదింద కొరకు కష్టపడే వారిని వెనుకకు లాగడం లాంటిదేనని ప్రజల చైతన్యకాంక్షను అర్ధం చేసుకున్న వ్యక్తిగా, ఈ ప్రాంతానికి భవిష్యత్తు దిశ-నిర్దేశాన్ని రచించే మార్గదర్శకుడుగామీ అందరి ఆశీస్సులుఎప్పటికీ ఉండాలని కోరారు.

## విద్యార్థులకు దుప్పట్లు పంపిణీ



విద్యార్థులకు దుప్పట్లు పంపిణీ చేస్తున్న దృశ్యం

**వెల్దండ, నవంబర్ 18, ప్రభాతవార్త:** వెల్దండ మండల కేంద్రంలోని బీసీ బాలుర వసతి గృహంలో వార్డెన్ చిలుకమ్మతో కలిసి టీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు, వెల్దండ గ్రామ సర్పంచ్ యెన్నం భూపతిరెడ్డి దుప్పట్లు, నోట్ పుస్తకాలు అందించారు. ఈ సందర్భంగా సర్పంచ్ భూపతిరెడ్డి మాట్లాడుతూ ప్రభ్యుత్వం అందిస్తున్న సదుపాయాలను విద్యార్థులు అందిపుచ్చుకొని ఉన్నతంగా ఎదగాలని సర్పంచ్ సూచించారు. కార్యక్రమంలో కోఆప్షన్ సభ్యులు ఎండీ.అలీమ్, మాజీ వార్డు సభ్యులు కృష్ణయ్య, వసతి గృహ సిబ్బంది తదితరులు ఉన్నారు.

## జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో చెక్‌ముఖి సైన్స్ టాలెంట్ టెస్ట్



**వెల్దండ, నవంబర్ 18, ప్రభాతవార్త:** వెల్దండ మండల పరిధిలోని రాచూర్ గ్రామంలోని జెడ్పీహెచ్ఎస్ పాఠశాలలో శుక్రవారం జన విజ్ఞాన వేదిక తెలంగాణ శాఖ ఆధ్వర్యంలో చెక్‌ముచ సైన్స్ టాలెంట్ టెస్ట్‌ను విద్యార్థులకు అందించారు. ఈ కార్యక్రమానికి గెజిట్ ప్రధానోపాధ్యాయులు అంజయ్య, శ్రీనివాసులు పాల్గొని8,9,10వ తరగతి విద్యార్థులకు పరీక్షలు నిర్వహించారు. కార్యక్రమంలో హెచ్ఎం వెంకట్‌రెడ్డి, ఉపాధ్యాయులు ఆనంద్ కుమార్, రవిందర్, సత్యనారాయణ, రుబియాబేగం ఉన్నారు.

## హరితహారంలో నాటిన ప్రతి మొక్కను సంరక్షించుకుందాం!



**ఉప్పునుంతల, నవంబర్ 18, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సహకారంతో గ్రామాల్లో హరితహరం క్రింద నాటిన ప్రతి మొక్కను సంరక్షించుకుందామని ఎంపీడీఓ లక్ష్మణ్‌రావు సూచించారు. శుక్రవారం వాటర్ డే సందర్భంగా మండలంలోని ఉప్పునుంతల, ఈర్వటానిపల్లి, గువ్వలలోనిపల్లి గ్రామాల్లో కమ్యూనిటీ ప్లాంటేషన్ మొక్కలకు నీరు పోశారు. అదే విధంగా గువ్వలలోనిపల్లిగ్రామంలో పాఠశాల ఆవరణలో తెలంగాణ క్రీడా ప్రాంగణానికి మార్కింగ్ ఇచ్చారు. కార్యక్రమంలో సర్పంచ్‌లు కట్ట సరిత అనంతరెడ్డి, రాఘవులు, ఈజీఎస్ ఏపీఓ సుదర్శన్‌గౌడ్, టీఏ సింగోటం, పంచాయతీ కార్యదర్శులు రాజు, వెంకటేష్, కళావతి, ఉమాశంకర్, పాఠశాల హెచ్ఎం సోమ్లనాయక్, ఫీల్డ్ అసిస్టెట్లు మల్లయ్య, రాము తదితరులు ఉన్నారు.

# సీఐటీయూ జిల్లా 3వ మహాసభలను జయప్రదం చేద్దాం

**వనపర్తి టౌన్,నవంబర్ 18 ప్రభాతవార్త:** సీఐటీయు వనపర్తి జిల్లా ఆఫీసర్స్ బేరర్స్ సమావేశం సీఐటీయు జిల్లా కార్యాలయంలో జిల్లా అధ్యక్షుడు ఎం. రాజు అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా సీఐటీయు రాష్ట్ర ఉపాధ్యక్షులు కామ్రేడ్ పి.జయలక్ష్మీ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సీఐటీయు వనపర్తి జిల్లా 3వ మహాసభలు కొత్తకోట పట్టణంలో నవంబర్ 24న ప్రతినిధుల సభ నవంబర్ 25న కార్మికులచే భారీ ప్రదర్శన బహిరంగ సభ జరుగుతుందని తెలిపారు. ఈ బహిరంగ సభకు ముఖ్య అతి థులుగా సీఐటీయు అకిలభారత ఉపాధ్యక్షుడు కామ్రేడు ఎం.సాయిబాబు, సీఐటీయు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ పాలడుగు భాస్కర్, రాష్ట్ర కార్య దర్శి భూపాల్, సీఐటీయు రాష్ట్ర ఉపాధ్యక్షులు పి.జయలక్ష్మీ పాల్గొంటారని తెలిపారు. ఈ మహాసభల్లో గత 3 సంవత్సరాలుగా సీఐటీయుగా అన్ని రం గాల కార్మికులు, ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోసం చేసిన పోరాటాలను, ఉద్యమాలను సమీక్షించుకొని భవిస్యత్తు ఉద్యమాలకు బాటలు వేసేందుకు ఈ మహాసభలు జరుగుతున్నాయని తెలిపారు. అన్ని రంగాల కార్మికులు ఉద్యోగులు ఈ మహాసభల్లో ప్రతినిధులు పాల్గొంటారని తెలిపారు. అన్ని రంగాల కార్మికులు అంగన్వాడీ,ఆశా కార్యకర్తలు, ఐకేపీ వీఓఏలు, హమాలీలు, భవన నిర్మాణ కార్మికులు, మున్సిపల్, గ్రామపంచాయితీ కార్మికులు, మిషన్ భగీరథ కార్మికులు, ప్రైవేట్ ట్రాన్స్ పోర్టు డ్రైవర్స్, వీఆర్ఏ లు, ఆర్టీసీ కార్మికులు, బీడీ కార్మికులు, మధ్యాహన భోజన వంట కార్మికులు, ఎల్ఐసీ ఉద్యోగులు, ఏజెంట్స్, విద్యుత్ కార్మికులు, పోస్టల్, బ్యాంకు ఉద్యోగులు, తదితర కాంట్రాక్టు ఔట్ సోర్సింగ్ ఉద్యోగులు బహిరంగ సభకు ప్రతి కార్మికులు తప్పక హాజరై బహిరంగ సభను విజయవంతం చేయాలని కోరారు. ఈ సమావేశంలో సీఐటీయు జిల్లా కార్యదర్శి పుట్టా ఆంజనేయులు, జిల్లా ఉపాధ్యక్షుడు బొబ్బిలి నికనంసన్, సహాయ కార్యదర్శులు ఆర్ఎన్‌రమేష్, గోపాలకృష్ణ. శ్రీహరి, జిల్లా కమిటీ సభ్యులు, నంది మల్ల రాములు పాల్గొన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న పీఐటీయు రాష్ట్ర ఉపాధ్యాక్షురాలు పి.జయలక్ష్మీ

## సీఐటీయూ మహాసభల గోడపత్రిక విడుదల


సీఐటీయు మహాసభల గోడపత్రికను విడుదల చేస్తున్న నాయకులు

**అమరచింత,నవంబర్ 18ప్రభాతవార్త:** సీఐటీయు వనపర్తి జిల్లా 3వ మహాసభలు ఈనెల 24,25న కొత్తకోట పట్టణంలో జరుగుతున్నాయి. సీఐటీయు మహాసభల గోడపత్రికను శుక్రవారం అమరచింత మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం ముందు విడుదల చేయడం జరిగింది.ఈ సందర్భంగా సీఐటీయు జిల్లా సహాయ కార్యదర్శి ఆర్ఎన్ రమేష్ మాట్లాడుతు కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చినటువంటి నాలుగు లేబర్ కోడ్లను రద్దు చేయాలని ఈ మహాసభలలో పెద్దఎత్తున కార్మిక లోకం గర్జించబోతుందని, కార్మికులకి కనీస వేతన చట్టాన్నీ అమలు చేయాలని కార్మిక హక్కులను కాపాడాలని , స్కీమ్ వర్కర్స్‌ని ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని ఈ సందర్భంగా డిమాండ్ చేయడం జరిగింది. నవంబర్ 24న క్యూ ఆఫ ర్ ఫంక్షన్‌హాల్ లో ప్రతినిధుల సభ జరుగుతుందని అన్నారు. నవంబర్ 25న కొత్తకోట పట్టణంలో భారీ ప్రదర్శన బహిరంగ సభ ఉంటుందని కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీడీ సంఘం జిల్లా అధ్యక్షుడు బుచ్చన్న, మున్సిపల్ సంఘం నాయకులు హరికృష్ణ, తిమ్మన్న,ఆటో యూనియన్ నాయకులు ఆశిరెడ్డి, పండితు, రాఘవేంద్ర, ప్రకాశం తదితరులు పాల్గొన్నారు.

## వనపర్తి జిల్లాలో 5రూపాయల భోజన పథకం అమలు చేయాలి


ఆర్డీఓకి వినతిపత్రం అందిస్తున్న దృశ్యం

**వనపర్తి టౌన్,నవంబర్ 18 ప్రభాతవార్త:** వనపర్తి జిల్లా కేంద్రంలో 5రూపాయాల భోజన పథకాన్ని అమలు చేయాలని తెలంగాన దళిత రిజర్వేషన్ పోరాట సమితి రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షుడు గంధం సుమన్ మాదిగ, వనపర్తి ఆర్డీఓ కి వినతి పత్రం అందజేశారు. వనపర్తి జిల్లా కేంద్రంలో 14 మండలాలు గ్రామ ప్రజలు వనపర్తి జిల్లా కేంద్రానికి వస్తుంటారు హైదరాబాద్, గద్వాల, మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రం తరహా 5రూపాయాల భోజన పథకం వనపర్తి జిల్లా కేంద్రంలో డా.బీఆర్ అంబేద్కర్ చౌరస్తా గాంధీ చౌక్, ఇందిరా పార్క్, కొత్తబస్టాండ్, నూతన కలెక్టర్ కార్యాలయం వివిధ సెంటర్లో 5రూపాయాల అన్నపూర్ణభోజన పథకాన్ని అమలు చేయాలని వనపర్తి జిల్లా ప్రజలు ఆకలి తీర్చాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాసింనగర్ సర్పంచ్ ఎద్దుల దేవేందర్ తదితరు ఉన్నారు.

## కోస్గి నూతన ఎస్సైగా బి.శ్రీనివాసులు



**నారాయణపేట ప్రతినిధి,నవంబర్ 18 ప్రభాతవార్త:** కోస్గి నూతన ఎస్సైగా బి.శ్రీనివాసులు శుక్రవారం బాద్యతలు తీసుకోవడం జరిగింది.ఇంతకు ముందు వనపర్తి జిల్లా సీసీఎస్ పోలీస్ స్టేషన్ నుండి నారాయణపేట జిల్లా కోస్గి ఎస్‌హెచ్ఓగా బదిలీపై రావడం జరిగింది.ఇంతకుముందు ఉన్నకోస్గి ఎస్సై జగదీ ష్ రెడ్డి నారాయణపేట జిల్లా ఎస్పీ కార్యాలయానికి బదిలీ కావడం జరిగింది.

## ఘనంగా సోఫీ సర్కారు ఉత్సవాలు


దర్గాలో ప్రత్యేక ప్రార్థనలు చేస్తున్న ముస్లిం సోదరులు

**వనపర్తి టౌన్,నవంబర్ 18 ప్రభాతవార్త:** వనపర్తి పట్టణంలో నర్సింగాయిపల్లి పరిధిలో హజరత్ సోఫి ఉస్సేన్ అలీషా రేహాయతుల్లాలై 10గంధోత్సవం గురువారం రాత్రి ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా సోఫి సర్కారు గురించి ప్రత్యేక కావాలి కార్యక్రమం నిర్వహించడం జరిగింది. వనపర్తి పట్టణ చుట్టుపక్కల గ్రామాల నుండి వచ్చిన భక్తులందరికి అన్నదాన కార్యక్రమం చేయడం జరిగింది. హజరత్ సోఫీ జీ షాన్ పాషా ఖాద్రీ ఈ సందర్భంగా ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈ కార్యక్రమంలో షేక్ జహంగీర్, వనపర్తి జిల్లా వక్ఫ్ ఆస్తుల రక్షణ కోఆర్డినేషన్ కమిటీ సభ్యులు, దర్గామేనేజింగ్ కమిటీ సభ్యులు శంషూర్ రెహమాన్, నవాజ్, ముస్లింమత పెద్దలు జబ్బార్, హమీద్, కాముద్దీన్‌చ ఖదీర్, కలీమ్, బిన్ ఖాజా,తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాల విద్యార్థులకు అవగాహన సదస్సు

**శ్రీరంగాపురం,నవంబర్18 ప్రభాతవార్త:** మండల కేంద్రంలోని ప్రగతి విద్యాలయంలో శుక్రవారం ఎస్సై కేటి మల్లేష్ ఆదేశానుసారం హెడ్ కానిస్టేబుల్ శ్రీనివాసులు ఆధ్వర్యంలో వారి సిబ్బంది పాఠశాల విద్యార్థులకు చిన్న పిల్లలు మొబైల్ వాడితే వాని నుండి జరిగే అనర్థాల గురించి, 100కు డయల్ చేస్తే, 1098 కి డయల్ చేస్తే వాటి ఉపయోగాలు ట్రాఫిక్ నిబంధనలు తెలియజేయడం జరిగింది. వారికి పాఠశాల తరుపున ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. అనంతరం హెడ్‌కానిస్టేబుల్ శ్రీనివాసులుకు పాఠశాల తరుపున సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ కే.సత్యం, ప్రధానోపాధ్యాయులు నరసింహ, పాఠశాల సిబ్బంది, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా వనగంటి ఈశ్వర్ వర్ధంతి

**వనపర్తి టౌన్,నవంబర్18 ప్రభాతవార్త:** వనపర్తి జిల్లా కేంద్రంలో గురువారం కామ్రేడ్ వనగంటి ఈశ్వర్ 2వ వర్ధంతి అంబేద్కర్ చౌక్‌లో ఉన్న అమరవీరుల స్థూపం దగ్గర ఘనంగా నివాళి అర్పించడం జరిగింది. అమరజీవి కామ్రేడ్ వనగంటి ఈశ్వర్ చిత్రపటానికి సీపీఎం సీనియర్ నాయకులు వనగంటి నాగేశ్వర్, డి.కురుమయ్య సీపీఎం జిల్లా కార్యవర్గ సభ్యులు పుట్ట ఆంజనేయులు పూలమాలలు వేసి నివాళి అర్పించారు. పార్టీ కార్యకర్తలంతా పూలు వేసి ఘనంగా నివాళి అర్పించారు. ఈ సందర్భంగా సీపీఎం నాయకులు మాట్లాడుతూ కామ్రేడ్ ఈశ్వర్ అమరజీవి అని సీపీఎం పార్టీ ఉమ్మడి జిల్లాలో 25 సంవత్సరాలు జిల్లా కార్యదర్శిగా పని చేశారని సమరశీల పోరాటాలు నిర్వహించారని విద్యుత్ పోరాటం సందర్భంగా పోలీసుల లాఠీచార్జికీ గురయ్యారని 1995లో వనపర్తి ఆర్డీఓ కార్యాలయం ముట్టడిలో పోలీసు దాడులకు తీవ్రంగా గాయపడ్డారని ఈశ్వర్ పై జరిగిన దాడికి నిరసనగా వనపర్తి పట్టణంలో ఒకరోజు బంద్ పాటించిందని అన్నారు. వనపర్తి పట్టణంలో గ్రామ పంచాయితీ సర్పంచ్‌గా, మున్సిపల్ చైర్మెన్‌గా పోటీ చేశారని అతి తక్కువ ఓట్ల తేడాతో ఓడిపోయారని అన్నారు. ఆయన చివరిదాకా ఎర్రజెండాను నమ్ముకొని పేద ప్రజల రాజ్యం కోసం కార్మిక వర్గ రాజ్యం కోసం చివరిదాకా సీపీఎం పార్టీలో కొనసాగారని పని చేశారని వారిక ఇచ్చే నిజమైన నివాళి అంటే మార్క్సిజంపైన లేని నిజంపై అంచల విశ్వాసంతో పని చేశారని మనకు భవిస్యత్‌తరాలకు ఆయన జీవితం ఆదర్శప్రాయమని కొనియాడారు. వనపర్తి పట్టణంలో చదువురాని నిరక్షరాశులకు రాత్రి బడి పెట్టి చదువు నేర్పి వారిని సీపీఎం పార్టీ వైపు ఆకర్షించి మంచి కార్యకర్తలను తయారు చేశారని వారి యొక్క నిస్వార్థం ఆకర్సించి నేటికీ వారు కార్యకర్తలకు నాయకులుగా పనిచేస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీపీఎం జిల్లా కార్యదర్శి డి.బాల్‌రెడ్డి, సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు ఎం.రాజు, సీపీఎం పట్టణ కార్యదర్శి గోపాలకృష్ణ,పట్టణ కమిటీ సభ్యులు పురుషోత్తం, బంకలి కురుమయ్య, చిన్న గట్టయ్య, తదితరులు పాల్గొన్నారు.


కామ్రేడ్ వనగంటి ఈశ్వర్ చిత్రపటానికి నివాళి అర్పిస్తున్న సీపీఎం నాయకులు

# వార్డులోని సమస్యలను వెంటనే పరిష్కరించాలి

**వనపర్తి టౌన్,నవంబర్ 18 ప్రభాతవార్త:** వనపర్తి జిల్లా కేంద్రంలోని 4వ వార్డులోని నర్సింగాయిపల్లి, బాలానగర్, పాతబజార్ కాలనీలో ఉన్న సమస్యలను వనపర్తి టీఆర్ఎస్ సోషల్ మీడియా అధ్యక్షులు మాధవరావు, సునీల్ వాల్మీకి వనపర్తి మున్సిపల్ చైర్మెన్ గట్టు యాదవ్ దృష్టికి తీసుకెళ్లి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు చైర్మెన్‌తో 4వ వార్డులో ఉన్న సమస్యలని ప్రజల మేలు దృష్టిలో పెట్టుకోని వెంటనే పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు. నర్సింగాయిపల్లి నుండి అప్పయ్యపల్లి డబల్ బెడ్ రూమ్ కి ఉన్న చెరువుని ట్యాంక్ బండ్ గా మార్చి నూతన రోడ్డు సదుపాయం కల్పించాలని కోరారు. అలాగే నల్లచెరువు అలుగు ప్రాంతం జమ్మిచెట్టు సమీపంలో ఉన్న అలుగు నీళ్లకు ప్రత్యేక కాలువ నిర్మించాలని, అలాగే వార్డులో డ్రైనేజీ, కరెంటు లైనింగ్, నీటి సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో టీఆర్ఎస్ నాయకులు సర్దార్‌ఖాన్, ఎండి రహీం, ప్రవీణ్, శ్రావణ్, రాఘవేందర్ నాయుడు, తదితరులు పాల్గొన్నారు.


మున్సిపల్ చైర్మన్ గట్టు యాదవ్‌కి వినతిపత్రం అందిస్తున్న దృశ్యం

*నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అరవింద్ ఇంటిపై*

# టిఆర్ఎస్ గుండాల దాడిని తీవ్రంగా ఖండిస్తున్నాం..!

● **బీజేపీ జిల్లా అధ్యక్షుడు ఎద్దుల రాజవర్ధన్‌రెడ్డి**

**వనపర్తి టౌన్,నవంబర్ 18 ప్రభాతవార్త:** రాష్ట్రంలో కేసీఆర్ మార్గ నిర్దేశంలో ప్రతిపక్ష నాయకుల ఇళ్లలో చొరబడి గుండాలతో దాడులు జరిపించే పరిస్థితి రావడం అత్యంత శోచనీయమనిబీజేపీ జిల్లా అధ్యక్షుడు రాజవర్ధన్ రెడ్డి అన్నారు. రాజకీయ విమర్శలు చేయాలి కానీ ఇండ్లపై, ఇంట్లో మనుషుల పై దాడులు చేయడం, చెప్పుతో కొడతాం, వెంటపడి చంపేస్తాం అంటూ ఎమ్మెల్సీ కవిత దుర్భాషలాడుతున్నారంటే తెలంగాణ ప్రజలకు ఏ విధమైన సందేశాన్ని ఇస్తున్నారు అని ఆయన మండిపడ్డారు. కేసీఆర్ కుటుంబ సభ్యులు ప్రధాని లేదా ఎవరినైనా విమర్శించవచ్చు కానీ మీ అరాచకాలను ప్రశ్నిస్తే దాడులు చేస్తారా అని ఆయన ప్రశ్నించారు. వాక్ స్వతంత్రం అనేది కేవలం కుటుంబానికి మాత్రమే పరిమితమా? తెరాస గుండాలను ఉసిగొల్పి ఎంపీ ధర్మపురి అరవింద్ ఇంటి మీద చేసిన దాడికి కేసీఆర్ పూర్తి బాధ్యత వహిస్తూ క్షమాపణలు చెప్పాలని బీజేపీ జిల్లా అధ్యక్షుడు రాజవర్ధన్‌రెడ్డి డిమాండ్ చేశారు.



# తెలంగాణ మలిదశ ఉద్యమకారుడు జిల్లా గ్రంథాలయ సంస్థ డైరెక్టర్‌గా ఎంపిక

## ఎమ్మెల్యే అబ్రహం చేతుల మీదుగా నియామక పత్రం అందుకున్న గుమ్మా గోవర్ధన్

**ఇటిక్యాల,నవంబర్ 18 ప్రభాతవార్త:** మండల పరిధిలోని చాగాపూరం గ్రామానికి చెందిన తెలంగాణ మలిదశ ఉద్యమకారుడు గుమ్మ గోవర్ధన్ ను జోగులాంబ గద్వాల జిల్లా గ్రంథాలయ సంస్థ డైరెక్టర్‌గా అల్లంపూర్ ఎమ్మెల్యే అబ్రహం నియామకం చేస్తూ ప్రభుత్వానికి ప్రతిపాదించగా ప్రభుత్వం నుండి వెలువడిన ఉత్తర్వులను అలంపూర్ ఎమ్మెల్యే చేతుల మీదుగా గుమ్మ గోవర్ధన్ అందుకున్నారు. అదే విధంగా వీరితో పాటు మరో నలుగురిని జోగులాంబ గద్వాల జిల్లా గ్రంథాలయ సంస్థ డైరెక్టర్లుగా నియమించింది. 1 కౌన్సిలర్ ఎన్.అరుణ, గద్వాల ఎంపీపీ ప్రతాప్ గౌడ్, రిటైర్డ్ హెచ్ఎం కృష్ణయ్య గౌడ్, సర్పంచ్ లోకేశ్వర్, కౌన్సిలర్ సీఎం నర్సింహులను జిల్లా గ్రంథాలయ సంస్థ డైరెక్టర్లుగా ప్రభుత్వం నియమించింది. ఈ సందర్భంగా జోగులాంబ గద్వాల జిల్లా గ్రంథాలయ సంస్థ నూతన డైరెక్టర్ గుమ్మ గోవర్ధన్ మాట్లాడుతూ ఇటిక్యాల మండలం అలంపూర్ నియోజకవర్గంలోని ఏడు మండలాలలో గ్రంథాలయల సౌకర్యాం యువకులకు, విద్యావంతులకు, ప్రజలకు గ్రామాలలో గ్రంథాలయ ఏర్పాటు కోసం తనవంతు కృషి చేస్తానని గ్రంథాలయ డైరెక్టర్ గుమ్మ గోవర్ధన్ వివరించారు.


గ్రంథాలయ సంస్థ చైర్మన్‌గా నియామక పత్రం అందుకుంటున్న ఉద్యమకారుడు గుమ్మ గోవర్ధన్

# నాటిన ప్రతి మొక్కను కాపాడాలి

## నర్సరీలపై శ్రద్ధ పెంచండి: జడ్పీ సీఈఓ వెంకట్‌రెడ్డి

**ఖిల్లాఘణపురం,నవంబర్ 18 ప్రభాతవార్త:** హరితహారంలో నాటిని ప్రతి మొక్కకు నీరు పోసి కాపాడాలని శుక్రవారం చెట్టు చెట్టు నీరు కార్యక్రమంలో జడ్పీ సీఈఓ మండల ప్రత్యేక అధికారి వెంకటరెడ్డి ఆకాంక్షించారు. మండల పరిధిలోని దొంతికుంట తాండా, మానాజీపేట, గణపురం మండల కేంద్రంలోని నర్సరీ, క్రీడా ప్రాంగణాలు, అవెన్యూ ప్లాంటేషన్, మొక్కలను పరిశీలించారు. నాటిన ప్రతి మొక్కను సంరక్షించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిది అని అన్నారు. నర్సరీలో మొక్కలను పెంచడానికి వినియోగించే మట్టి నమూనాలను పరిశీలించి వన సేవకులకు సూచనలు చేశారు. నర్సరీలో మొక్కలు ఏపుగా పెరిగేలా ప్రతి నిత్యం నీరు పోయాలని తెలిపారు.హరితహారం నాటికి గ్రామాల్లో మొక్కలు సిద్ధం చేయాలని అన్నారు. గ్రామ ప్రజల ఆకాంక్షల మేరకు మొక్కలు సిద్ధం చేయాలని అన్నారు. అనంతరం అధికారులతో తెలంగాణ క్రీడా ప్రాంగణాల పనులపై నర్సరీలో మొక్కల పెంపకం పై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ విజయ్ కుమార్, తహసిల్దార్ భానుప్రకాస్, ఎంపీఓ రాజు, ఏపీఓ సత్యనారాయణ, పంచాయితీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.


చెట్లకు నీరు పోస్తున్న జడ్పీ సీఈఓ వెంకట్ రెడ్డి

## విద్యార్థులకు దుస్తుల పంపిణీ


విద్యార్థులకు దుస్తులు పంపిణీ చేస్తున్న దృశ్యం

**కొత్తకోట,నవంబర్ 18 ప్రభాతవార్త:** మండల పరిధిలోని కనిమెట్ట ప్రాథమికోన్నత పాఠశాలలో విద్యార్థులకు ఎంపీపీ గుంత మౌనిక సర్పంచ్ గాదం రాణి లు శుక్రవారం ఏకరూప దుస్తులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎంపీపీ గుంత మౌనిక మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం విద్యార్థులకు మధ్యాహ్న భోజనానికి సన్న బియ్యంతో పాటు ఉచిత పాఠ్యపుస్తరాలను అందిస్తున్నారని అన్నారు. అలాగే బడులు బాగుండాలని మన ఊరు మన బడి కార్యక్రమంలో భాగంగా పాఠశాలలో మెరుగైన వసతులను కల్పిస్తుందని అన్నారు. విద్య వ్యవస్థను ముఖ్యమంత్రి కేసీఆర్ వచ్చాక బలోపేతం చేశారని అన్నారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు లక్ష్మయ్య, కోటేశ్వర్ రెడ్డి, భాగ్యలక్ష్మి,స్వప్న, నూర్జహాన్,సురేష్ కుమార్,మన్నెంకొండ, రమేష్, చింటు, తదితరులు పాల్గొన్నారు.

## శరవేగంగా బీటీ రోడ్డు నిర్మాణ పనులు


బీటీ రోడ్డు పనులను పరిశీలిస్తున్న నాయకులు

**కొత్తకోట,నవంబర్18 ప్రభాతవార్త:** మండలంలోని విలియంకొండ, నాచారంపేట వరకు బీటీ రోడ్డు నిర్మాణ పనులు శరవేగంగా కొనసాగుతున్నాయి. సుమారు నాలుగు కీమీ వరకు ఈ రహదారి పనుల కోసం రూ.2 కోట్ల75 లక్షలతో ఇట్టి నిర్మాణ పనులకు ఎమ్మెల్యే ఆల వేంకటేశ్వర్‌రెడ్డి శ్రీకారం చుట్టారు.గత కొంత కాలంగావిలియంకొండనుండి నాచారంపేట వరకు రహదారి అస్తవ్యంగాఉండడంతో సర్పంచు చంద్రకళ గోపాల్‌నాయక్ ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లగా ఇట్టి నిధులను మంజూరు చేయించారు. శుక్రవారం నుండి బీటీ రోడ్డు రహదారి పనులు చురుగ్గా కొనసాగుతున్నాయి. నాలుగు రోజుల్లో ఈ నిర్మాణపనులు పూర్తి కానున్నట్లు గుత్తేదారు ఎద్దుల కృష్ణయ్య తెలిపారు.

## ఎంపీ అరవింద్ వ్యాఖ్యలను వెనక్కి తీసుకోవాలి


దారమోని గణేష్

**కల్వకుర్తి, నవంబర్ 18, ప్రభాతవార్త:** ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితపై దిగజారి రాజకీయం చేస్తున్న నిజామాబాద్ ఎంపీ అరవింద్ వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నామని తెలంగాణ జాగృతి విద్యార్థి విభాగం జిల్లా అధ్యక్షులు, టీఆర్ఎస్వీ మండల అధ్యక్షులు దారమోని గణేష్ అన్నారు. ఫేక్ డిగ్రీ అర్వింద్ తెలంగాణ అంటే బతుకమ్మలాగా ఓర్పు సహనమే కాదు.. రాణి రుద్రమ్మలాగా, ఝాన్సీ లక్ష్మిభాయిలా ఎదురు తిరిగి పోరాటం కూడా తెలుసు మా ఆడబిడ్డలకు, నీ లాగా గుజరాతి బానిసలు కాదు.. నీలాంటోళ్లకు ఎలా బుద్ధిచెప్పాలో కూడాతెలుసునన్నారు.తెలంగాణ ఆడబిడ్డ సాంస్కృతి, సంప్రదాయాలు ప్రపంచ దేశాల వ్యాప్తంగా తెలంగాణ ఆత్మగౌరవాన్ని కల్వకుంట్ల కవిత నిలబెట్టారని గుర్తు చేశారు. కవితపై అనుచిత వ్యాఖ్యలు చేసిన ఎంపీ అర్వింద్ ఖబడ్దార్ అని హెచ్చరించారు. కవితపై చేసిన వ్యాఖ్యలను వెనక్కి తీసుకొని వెంటనే క్షమాపణలు చెప్పాలన్నారు.

## 21న దివ్యాంగులకు ప్రత్యేక శిబిరం

**ఉప్పునుంతల, నవంబర్18, ప్రభాతవార్త:** ఈ నెల 21న జిల్లా కేంద్రంలో దివ్యాంగ విద్యార్థులకు ప్రత్యేక శిబిరం నిర్వహిస్తున్నట్లు మండల విద్యాధికారి రామారావు తెలిపారు. భవిత విలీన విద్యా కేంద్రంలో నిర్వహిస్తున్న ఈ శిబిరంలో అలీంకోకు సంబంధించిన వైద్యులు పరీక్షలు నిర్వహించి దివ్యాంగులకు అవసరమైన ఉపకరణాలు అందజేస్తారని, నియోజకవర్గంలోని అచ్చంపేట, ఉప్పునుంతల, బల్మూర్ మండలాలకు చెందిన దివ్యాంగ విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. శిబిరానికి హాజరయ్యే విద్యార్థులు ఆధార్‌కార్డు, ఆధాయ ధృవీకరణ పత్రం,రేషన్ కార్డుజిరాక్స్‌లు వెంటతెచ్చుకోవాలన్నారు. సదరం ధృవీకరణ పత్రం 40 శాతం కన్న ఎక్కువ వైకల్యం కలిగిన విద్యార్థులు రెండు పాస్ ఫోటో సైజ్ పోటోలు, వైకల్యం కనిపించే విధంగా 1-18 సంవత్సరం లోపు వయస్సు కలిగిన దివ్యాంగ విద్యార్థులు అర్హులని పేర్కొన్నారు. రవాణా చార్జీలతో పాటు భోజన వసతి కల్పించనున్నట్లు ఎంఈఓ రామారావు పేర్కొన్నారు.

## పేదలకు అండగా నిలుస్తా..


ఆర్థిక సహాయం అందజేస్తున్న దృశ్యం

**ఉప్పునుంతల, నవంబర్18, ప్రభాతవార్త:** పేదల సంక్షేమం కోసం అహర్నిశలు కృషి చేస్తూ అండగా నిలుస్తానని బీజేపీ నాయకులు శ్రీకాంత్ భీమా అన్నారు. శుక్రవారం మండలంలోని లక్ష్మాపూర్, దాసర్లపల్లి గ్రామాల్లో విస్తృతంగా పర్యటించారు.లక్ష్మాపూర్ గ్రామంలో గాయపడిన చోటే కుటుంబాన్ని పరామర్శించి ఆర్థిక సహాయం అందించి మనోధైర్యం కల్పించారు. కటిక భారతమ్మకు ఉండటానికి ఇల్లు లేదని గ్రామ, మండల పార్టీ అధ్యక్షులు వావిలాల రమేష్ శ్రీకాంత్ భీమాదృష్టికి తీసుకెళ్లడంతో స్పందించిన ఆయన మావనతా ధృక్పథంతో ఇంటి నిర్మాణానికి అయ్యే ఖర్చు భరిస్తానని హామీ ఇచ్చి వెంటనే ఇంటి నిర్మాణ పనులు చేపట్టాలని పార్టీ కార్యకర్తలకు సూచించారు. గ్రామానికి విచ్చేసిన శ్రీకాంత్ భీమాను పార్టీ నాయకులు, కార్యకర్తలు శాలువాలతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, మేడ్చేల్ జిల్లా ఇన్‌చార్జి వేముల నరేందర్‌రావు, ప్రధాన కార్యదర్శి మహేష్‌యాదవ్, ఉపాధ్యక్షులు ఎల్లన్న యాదవ్, జగపతిరెడ్డి, కిట్టుగౌడ్, బండారి మహేష్, కుర్మయ్య, మల్లేష్ యాదవ్, మహేశ్వరం, భాస్కర్, కృష్ణయ్య, బీజేపీ నాయకులు, కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

## దివ్యాంగుడికి ఆర్థిక సాయం



**కల్వకుర్తి, నవంబర్ 18, ప్రభాతవార్త:** కల్వకుర్తి మున్సిపాలిటి పరిధిలోని దివ్యాంగుడు అబ్దుల్ ఖాదర్ అనారోగ్యంతో బాధపడుతున్న విషయం తెలుసుకున్న ఐక్యత ఫౌండేషన్ సభ్యులు శుక్రవారం అబ్దుల్ ఖాదర్ ను పరామర్శించారు. ఫౌండేషన్ చైర్మన్, ఎన్ఆర్ఐ సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి సమకూర్చిన రూ.5వేల ఆర్థిక సహాయాన్ని బాధిత కుటుంబానికి అందించారు. కార్యక్రమంలో కాలనీ వాసులు అబ్దుల్ ఖాదర్, ఉస్మాన్, ఆసీఫ్, ఇమామ్, రఫి,కిరణ్‌నాయక్, రషీద్, ఫౌండేషన్ సభ్యులు గణేష్, హసన్, షఫీ ఉన్నారు.

## బెంబెలెత్తిస్తున్న శునకాలు

ఖైరతాబాద్, నవంబరు 18 ప్రభాతవార్త: ఖైరతాబాద్ పలు బస్తీల, కాలనీల ప్రాంతాలలో వీధి కుక్కలు జోరందుకుంటున్నాయి. వీటికి స్థానికంగా రాకపోకలు సాగించే పాద చారులు, వాహనదారులను ఎక్కడ కరుస్తాయో అన్న భయందోళనకు గురిచేస్తున్నారు. చేతిలో ఏదైన సంచి కనబడితే చాలా పరుగెత్తుకుంటూ వస్తాయని సంబంధిత వారికి తెలిపినా మూన్నాళ్ల ముచ్చటగానే తయారవుతుందని స్థానికంగా జనం ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇంటి కుక్కలైతే వాటికి మెడలో బిళ్ల ఉండాల్సిన అవసరం ఉంది. వీధి కుక్కలైతే ఒక్కసారిగా జమవుతున్నాయని ఈ సమస్య నుంచి కాపాడాలని వారు విన్నవించుకుంటున్నారు. స్పెషల్‌డ్రైవ్ నిర్వహించి తగిన చొరవ తీసుకోవాలని వారు కోరుతున్నారు.

## చెత్త డబ్బాల పంపిణి



చెత్తా డబ్బాలను పంపిణి చేస్తున్న కార్పొరేటర్ సున్నం రాజ్‌మోహాన్

పురానాపూల్, నవంబర్ 18 ప్రభాతవార్త: ప్రజలు తమ ఇండ్లలోని చెత్తాచెదారాన్ని ఇష్టానుసారంగా ఎక్కడిపడితే అక్కడ వేయరాదని మజ్లీస్ కార్పొరేటర్ సున్నం రాజ్‌మోహన్ సూచించారు. శుక్రవారం మెడికల్ అధికారితో కలిసి జిహెచ్ ఎంసి సిబ్బందికి చెత్తాడబ్బాలను పంపిణి చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, చెత్తా చెదారాన్ని ఎక్కడపడితే అక్కడ పడవేయవద్దని, చెత్తాడబ్బాలల్లో వేయాలని డివిజన్ కార్పొరేటర్ సున్నం రాజ్‌మోహాన్ కోరారు. ప్రజలు తమ నివాసాలల్లోని చెత్తాచెదారాన్ని కింద వేయకుండా జిహెచ్‌ఎంసి సిబ్బందికి అందచేయాలన్నారు. వ్యాపారులు కూడా తమ షాపులల్లో చెత్తాను డబ్బాలలో వేయాలన్నారు. లేనిపక్షంలో జరిమానాలు విధించడం జరుగుతుందన్నారు. ఈకార్యక్రమంలో మజ్లీస్ నాయకులు కె.శ్రీనివాస్, జిహెచ్‌ఎంసి సిబ్బంది పాల్గొన్నారు.

## రామస్వామి విగ్రహానికి ఘనంగా నివాళ్లు



మాజీ మంత్రి పి.రామస్వామి జయంతిలో పాల్గొన్న ఎమ్మెల్యే రాజాసింగ్, కార్పొరేటర్ జి.శంకర్‌యాదవ్ తదితరులు

బేగంబజార్, నవంబర్ 18 ప్రభాతవార్త: దివంగత మాజీ మంత్రి పి.రామస్వామి బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతి కోసం ఎంతో కృషి చేసినట్లు గోషామహల్ నియోజకవర్గం బిజెపి శాసనసభ్యులు టి.రాజాసింగ్, బేగంబజార్ కార్పొరేటర్ గొంటిశంకర్‌యాదవ్‌లు పేర్కొన్నారు. శుక్రవారం మాజీ మంత్రి పి.రామస్వామి జయంతిని పురస్కరించుకుని గౌలిగూడ చమన్ వద్ద ఉన్న పి.రామస్వామి విగ్రహానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళ్లు అర్పించారు. ఈకార్యక్రమంలో పి.మాణిక్‌రావు, రాజుమహారాజ్, గోవింద్‌రాఠి, బోయిని వెంక టేష్‌యాదవ్, కట్టరమేష్ ముదిరాజ్, మాజీ కార్పొరేటర్ మెట్టువైకుంఠం, కట్టప్ప, వై.బాబుగురు, వందలాదిమంది పాల్గొన్నారు. ఈ సందర్భంగా అన్నదానం చేశారు.

## విద్యుత్‌తో ప్రమాదాలు పొంచి ఉన్నాయి జాగ్రత్త

కార్పొరేటర్ మహాలక్ష్మీరామన్‌గౌడ్ హెచ్చరిక



ఒరిగి పోయిన విద్యుత్ స్తంబాన్ని అధికారికి చూపిస్తున్న కార్పొరేటర్

హైదరాబాద్, నవంబరు 18 ప్రభాతవార్త: విద్యుత్ స్తంబాలు, విద్యుత్ వైర్ల వల్ల ప్రమాదాలు పొంచి ఉన్నాయని, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని హిమాయత్‌నగర్ డివిజన్ కార్పొరేటర్ జి.మహాలక్ష్మీరామన్‌గౌడ్ సూచించారు. శుక్రవారం ఆమె డివిజన్‌లోని రాజ్‌మహాల్ ప్రాంతంలో పర్యటిస్తుండగా ఒరిగిపోయిన విద్యుత్ స్తంబాన్ని చూడటం జరిగింది. వెంటనే ఆమె సంబంధిత విద్యుత్ శాఖ అధికారిని పిలిపించి బాగు చేయాలని ఆదేశించడం జరిగింది. వర్షాలు కురిసినప్పుడు, తీవ్రమైన గాలులు వీచినప్పుడు దురదృష్టవశాత్తు అనుకోకుండా విద్యుత్ వైర్లు తెగిపోవడం, స్తంబాలు నెలకొరగడం, వంగిపోవడం వంటివి సాధారణంగా జరుగుతూనే ఉంటాయని, ఇలాంటి సంఘటనలు జరిగినప్పుడు విద్యుత్ సిబ్బంది, ప్రజలు చాలా జాగ్రత్తగా ఉండాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు మహేష్, మల్లేష్, సుధాకర్, శేఖర్ పాల్గొన్నారు.

## శబరిమలకు పాదయాత్ర



పాదయాత్రలో అయ్యప్ప భజనలు చేస్తున్న స్వాములు

పేట్‌బషీరాబాద్, నవంబర్18 ప్రభాతవార్త: జగద్గురు శ్రీ ఆదిశంకరాచార్య బృందం గురుస్వాములు అశోక్, సంపత్‌గౌడ్, రాజేశ్వర్‌ల ఆధ్వర్యంలో ఈనెల 2న సికింద్రాబాద్ గణేష్ ఆలయం నుంచి శబరిమలకు మహ పాదయాత్ర ప్రారంభమైంది. ఈ పాదయాత్ర తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌ను దాటి కర్ణాటక రాష్ట్రానికి చేరుకున్న సందర్భంగా ఘనంగా అయ్యప్ప పూజను నిర్వహించారు. ఈ సందర్భంగా గురుస్వామి సంపత్‌గౌడ్ మాట్లాడుతూ ఆరుగురు శంకరాచార్యులు, హరిహార పుత్రుడు అయ్యప్ప స్వామి ఆశీస్సులతో తనతో కలిపి 25మంది స్వాములు 17రోజులగా పాదయాత్రను దిగ్విజయంగా పూర్తి చేసి శబరిమలకు ముందుకు సాగుతున్నామన్నారు.

## కార్పొరేటర్ పాఠశాలలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధి

### మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్



విద్యార్థులకు షూస్ పంపిణీ చేస్తున్న మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్

సంజీవరెడ్డి నగర్, నవంబర్ 18, ప్రభాతవార్త : కార్పొరేటర్ పాఠశాలలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలు అభివృద్ధి చేస్తున్నట్లు మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్ పేర్కొన్నారు. శుక్రవారం అమీర్‌పేటలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 400 మంది విద్యార్థులకు అగర్‌వాల్ సమాజ్ ఆధ్వర్యంలో విద్యార్థులకు మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్ షూస్‌ని పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ పాఠశాలను దత్తత తీసుకుంటున్నట్లు ప్రకటిం చారు. ఆహ్లాదకరమైన వాతావరణంలో విద్యార్థులకు విద్యాబోధన జరగాలనే ఉద్దేశ్యంతో ముఖ్యమంత్రి కెసిఆర్ మన బస్తీ, బన బడి కార్యక్రమానికి శ్రీకారం చుట్టారన్నారు. ఇందుకోసం రాష్ట్ర వాప్తంగా ఉన్న ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధి కోసం 7200 కోట్ల రూపాయలను కేటాయించారని పేర్కొన్నారు. మొదటి విడుతలో 33శాతం పాఠశాలలను ఎంపిక చేసి అభివృద్ధి పనులు చేపట్టడం జరిగిందన్నారు. అమీర్‌పేట్‌లోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలకు 90లక్షల రూపాయలను విడుదల చేయడం జరిగిందన్నారు. వీటితో పాఠశాల భవనం మరమ్మత్తులు, పెయింట్, టాయిలెట్స్ నిర్మాణం, విద్యుత్, త్రాగునీటి సౌకర్యం కల్పించడం, ఫర్నిచర్‌ను కొనుగోలు చేయడం వంటి అభివృద్ధి పనుల చేపడుతున్నట్లు వివరించారు. అనంతరం కనకదుర్గమ్మ దేవాలయంలో అగర్‌వాల్ సమాజ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ప్యూరిఫైడ్ వాటర్ కూలర్‌ను మంత్రి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ నామన శేషు కుమారి, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు మధు, అగర్‌వాల్ సమాజ్ అధ్యక్షులు రితేష్ జగ్‌నాని, రాజ్‌కుమార్ అగర్‌వాల్, డిప్యూటి డిఇఒ యాదయ్య, సంజయ్, అనూప్ కేడియా, దినేష్ అగర్‌వాల్, కునాల్ అగర్‌వాల్, అంజనా జగ్‌నాని, తెరాస అధ్యక్షుడు హన్మంతరావు, గులాబ్‌సింగ్, పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కంటోన్మెంట్ బోర్డు అభివృద్ధికి కృషి చేస్తా : రామకృష్ణ



2వ వార్డు సిబి.ఎన్.నగర్‌లో డ్రైనేజీ పనులను ప్రారంభిస్తున్న రామకృష్ణ తదితరులు

కంటోన్మెంట్, నవంబర్ 18 ప్రభాతవార్త: కంటోన్మెంట్ బోర్డు పరిధిలోని వివిధ ప్రాంతాల అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తున్నామని సివిలియన్ నామినేటెడ్ ఎం బం ర్ జె.రామకృష్ణ తెలిపారు. శుక్రవారం 2వ వార్డు సిబి.ఎన్.నగర్‌లో 6.65 లక్షల వ్యయంతో ఏర్పాటు చేయనున్న భూగర్భ డ్రైనేజీ పనులను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా బస్తీలో స్థానికులు ఎదుర్కొంటున్న ఇబ్బదులను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు ఎం.అశోక్, రవికుమార్, శ్యామ్, మహేశ్, ప్రశాంత్, లక్ష్మణ్, ప్రభు,శేఖర్,శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## కేంద్రమంత్రి నిధులతో అభివృద్ధి



సమావేశంలో పాల్గొన్న నేతలు

సికింద్రాబాద్, నవంబర్ 18 ప్రభాతవార్త : వచ్చే ఎన్నికల్లో సికింద్రాబాద్ నియోజక వర్గాన్ని బీజేపీ కైవసం చేసుకోవడం ఖాయమని మహంకాళి సికింద్రాబాద్ జిల్లా అధ్యక్షుడు బూర్గుల శ్యాంసుందర్ గౌడ్ అన్నారు. బీజేపీ సికింద్రాబాద్ జిల్లా ముఖ్య నెతలు, డివిజన్‌ల అధ్యక్షులతో సీతాఫల్‌మండి మధురానగర్ కాలనీలో సమావేశం జరిపారు. పార్టీ భవిష్యత్ కార్యక్రమాలు, బూత్ కమిటీ ప్రక్షాళన, కొత్త ఓటర్లను నమోదు కార్యక్రమం, కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి పర్యటన వివరా లను చర్చించారు. ఈ కారక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న సందర్భంగా ఆయన మాట్లాడుతూ సికింద్రాబాద్ నియోజకవర్గంలో అభివృద్ధి శూన్యమని, ఇకముందు కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి నిధులతో అభివృద్ధి జరుపుతామని తెలి పారు. ప్రధాన కార్యదర్శి మేకల సారంగపాణి మాట్లాడుతూ రానున్న రోజుల్లో రాష్ట్రంలో బీజేపీ అధికారంలోకి రావడం ఖాయమన్నారు. ఇందుకోసం నేతలు, కార్యకర్తలు కలిసికట్టుగా నిరంతరం శ్రమించాలని అన్నారు. జిల్లా ఉపాధ్యక్షుడు రాచమల్ల కృష్ణ మూర్తి మాట్లాడుతూ జీహెచ్‌ఎంసీ ఎన్నికల్లో నేతలు, కార్యాకర్తలు ఎంతో ఉత్సాహంతో పని చేయడం వల్లే గతంలో ఎన్నడు లేనన్ని స్థానాలను సాధించామన్నారు. ఈ కార్యాక్రమంలో కనకట్ల హరి, నాగేశ్వర్‌రెడ్డి, ప్రభుగుప్త, రవీందర్, శంకర్, ప్రకాష్‌గౌడ్, వీరన్న, అంబాల రాజేశ్వర్‌రావు, శ్రీధర్‌రావులు పాల్గొన్నారు.

## వైభవోపేతంగా శ్రీనివాసుడి కల్యాణమహోత్సవం

చిక్కడపల్లి, నవంబరు 18 ప్రభాతవార్త: భక్తులు తిలకిస్తుండగా వేదపండితుల మంత్రోచ్చారణల మధ్య కలియుగ ప్రత్యక్షదైవం శ్రీవేంకటేశ్వరస్వామి కళ్యాణ మహోత్సవం టిఆర్‌ఎస్ నేత, రామ్‌నగర్ డివిజన్ టిఆర్‌ఎస్ పూర్వ అధ్యక్షుడు రేషం మల్లేష్ ఆధ్వర్యంలో జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథులుగా రామ్‌నగర్ డివిజన్ మాజీ కార్పొరేటర్, టిఆర్‌ఎస్ రాష్ట్ర నేత వి.శ్రీనివాస్‌రెడ్డి హాజరై కళ్యాణోత్సవంలో పాల్గొన్నారు. కార్యక్రమంలో టిఆర్‌ఎస్ సీనియర్ నేతలు సిరిగిరి శ్యామ్, రోహిత్‌కుమార్, మాజీ హోంమంత్రి నాయిని నర్సింహారెడ్డి కుమారుడు నాయిని దేవేందర్‌రెడ్డి, సిరిగిరి కిరణ్, కార్తీక్‌యాదవ్, సత్యనారాయణ, సాయి, అరుణ్, వెంకటేశ్, గోపాల్, శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు. ఈ కళ్యాణోత్సవం పాల్గొన్న వారందరికి తీర్థప్రసాదాలను అందించారు.

## నిరాశ్రయులకు ఎమ్మెల్యే పరామర్శ



బాధితులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కెపి వివేకానంద్

నిజాంపేట్, నవంబర్ 18 ప్రభాతవార్త: కుత్బుల్లాపూర్ నియోజకవర్గం నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధి బాచుపల్లి ఇందిరానగర్‌లో గురువారం సాయంత్రం జరిగిన అగ్నిప్రమాదంలో ఇండ్లు కోల్పోయిన నిరాశ్రయులను శుక్రవారం ఎమ్మెల్యే కెపి వివేకానంద్ పరామర్శించారు. ఈ సందర్భంగా వారు షార్ట్ సర్క్యూట్‌తో మంటలు చెలరేగి చుట్టుపక్కల ఉన్న 9 ఇండ్లలోకి మంటలు వ్యాపించాయని ఈ మంటల్లో ఇళ్ళన్ని పూర్తిగా దగ్ధమయ్యాయని ఎమ్మెల్యేకు తమ గోడును తెలియజేశారు. వెంటనే స్పందించిన ఎమ్మెల్యే నిరాశ్రయులైన బాధితులకు తక్షణ సహాయంగా రెండు లక్షల రూపాయలు ప్రకటించారు. అంతేకాకుండా ప్రభుత్వం ద్వారా సహాయం అందించేందుకు కృషి చేస్తానని బాధితులకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మేయర్ కొలన్ నీలాగోపాల్‌రెడ్డి, డిప్యూటీమేయర్ ధన్‌రాజ్‌యాదవ్, కార్పొరేటర్ బాలాజీనాయక్ పాల్గొన్నారు.

## తాగునీటి పైప్‌లైన్ పనులు ప్రారంభం

సికింద్రాబాద్, నవంబర్ 18 ప్రభాతవార్త : సీతాఫల్ మండి డివిజన్ వారాసిగూడ బ్రాహ్మణబస్తీలో తాగునీటి పైప్‌లైన్ పనులను కార్పొరేటర్ సామలహేమ ప్రారంభించారు. రూ. 5లక్షలతో ఏర్పాటు చేస్తున్న పైప్‌లైన్ పనులు త్వరితగతిన పూర్తిచేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకువస్తామని కార్పొరేటర్ తెలిపారు. అనేక సంవత్సరాలుగా ఇక్కడి ప్రజలు ఇబ్బందులు పడుతున్న కలుషిత నీటి సరఫరా పైప్‌లైన్ ఏర్పాటుతో సమస్య పరిష్కారం అవుతుందని కార్పొరేటర్ సామలహేమ తెలిపారు. ఈ కార్యాక్రమంలో టీఆర్‌ఎస్ నేతలు టి. కుమార్, జాకీర్, జలమండలి సెక్షన్ అధికారి నవ్య పాల్గొన్నారు.

## ప్రగతిభవన్ ముట్టడికి బిజెవైఎం యత్నం

హైదరాబాద్, నవంబర్ 18, ప్రభాతవార్త: బిజెవైఎం ప్రగతిభవన్ ముట్టడి ఉద్రిక్తతలకు దారితీసింది. ప్రగతిభవన్ ముట్టడికి బయలుదేరిన బిజెపి నేతలను బిజెపి కార్యాలయం వద్ద పోలీసులు అడ్డుకున్నారు. పోలీసులకు, బిజెవైఎం కార్యకర్తలకు మధ్య తోపులాట చోటుచేసుకుంది. అర్వింద్ ఇంటిపై దాడికి కవిత, కెటిఆర్ కారణమని..వారిపై కేసు నమోదు చేయాలని బిజెవైఎం రాష్ట్ర అధ్యక్షులు భాను ప్రకాశ్ డిమాండ్ చేశారు. లేకపోతే రాష్ట్రంలో టిఆర్‌ఎస్ నేతలను తిరగన్వివమన్నారు. ఎంపి అర్వింద్ ఇంటిపై టిఆర్‌ఎస్ కార్యకర్తలు దాడికి నిరసన ప్రగతిభన్ ముట్టడికి బిజెవైఎం పిలుపునిచ్చింది. ఆటు తెలంగాణ భవన్ వదనద కూడా భారీగా పోలీసులు మోహరించారు.

## ఉచిత వైద్య శిబిరాలు ఏర్పాటు : బిజెపి నాయకుడు గజ్జల యోగానంద్



రోగులకు వైద్య పరీక్షలు నిర్వహిస్తున్న డాక్టర్లు

కెపిహెచ్‌బి కాలనీ, నవంబర్ 18, ప్రభాతవార్త : ప్రతి పేదవాడికి ఉచిత వైద్యం అందించాలనే ఉద్దేశ్యంతో జీవై ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరాలు ఏర్పాటు చేయడం జరుగుతుందని ఫౌండేషన్ చైర్మన్ గజ్జల యోగానంద్ పేర్కొన్నారు. జీవై ఫౌండేషన్ ఆధ్వర్యంలో శుక్రవారం నిజాంపేట రోడ్, హైదర్‌నగర్, గణేష్‌నగర్, నందమూరి నగర్‌లలో ఏర్పాటు చేసిన వైద్య శిబిరానికి మంచి స్పందన వచ్చింది. ఈ సందర్భంగా యోగానంద్ పలుచోట్ల ఏర్పాటు చేసిన వైద్య శిబిరాలను సందర్శించి రోగుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన డివిజన్ అధ్యక్షులు నవీన్‌గౌడ్, జిల్లా ఏసీ మోర్చా అధికార ప్రతినిధి బాగాని శ్రీనివాస్ వైద్య శిబిరాలు సక్రమంగా జరిగేలా చేశారు. జివై ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆస్టర్ ప్రైమ్ హాస్పిటల్స్ సహకారంతో శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా యోగానంద్ మాట్లాడుతూ అందరూ ఆరోగ్యంగా ఉంటేనే సమాజం బాగుంటుందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ జానకిరామరాజు, అసెంబ్లీ కో కన్వీనర్ మణిభూషణ్, కంటెస్టెడ్ కార్పొరేటర్ వెలగ శ్రీనివాస్, అసెంబ్లీ ఓబీసీ కన్వీనర్ శేషయ్య, డివిజన్ ప్రధాన కార్యదర్శి కృష్ణంరాజు, డివిజన్ ఉపాధ్యక్షులు ఎస్పీ నాయుడు, డివిజన్ కార్యదర్శి రామ్మోహన్‌రాజు, డివిజన్ కోశాధికారి బాలాజీ, ఎస్సీ మోర్చా అధ్యక్షులు సిద్ది నర్సింగ్, డివిజన్ మహిళా మోర్చా అధ్యక్షురాలు లక్ష్మీ అన్నపూర్ణ, డివిజన్ మైనార్టీ అధ్యక్షులు భాష నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## సారస్వత పరిషత్తు ఆధ్వర్యంలో తెలుగు భాషోపాధ్యాయుల సమ్మేళనం

నాంపల్లి, నవంబరు 18 ప్రభాతవార్త : బొగ్గుల కుంట, తిలక్‌రోడ్‌లోని తెలంగాణ సారస్వత పరిషత్తు ఆధ్వర్యంలో డిసెంబరు 25న హైదరాబాద్‌లో తెలంగాణ తెలుగు భాషోపాధ్యాయుల సమ్మేళనం జరుగనుంది. ఈ సమ్మేళనంలో వక్తలుగా, ప్రతినిధులుగా పాల్గొనగోరే తెలుగు ఉపాధ్యాయులు తమ పేర్లు నమోదు చేసుకోవాలని పరిషత్తు కోరింది. పరిషత్తు అధ్యక్షుడు ఆచార్య ఎల్లూరి శివారెడ్డి, సారస్వత పరిషత్తు ఉపాధ్యక్షులు, తెలంగాణ ప్రభుత్వ సలహాదారు డా. కె.వి.రమణాచారిల పర్య వేక్షణలో తెలుగుభాష – వర్తమాన స్థితి, మన కర్తవ్యం ప్రధానాంశంగా సమ్మేళనం జరుగుతుంది. ఇందులో 1. తెలుగు భాషా బోధన ప్రస్తుత స్థితి–సమీక్ష; 2. మారిన పరిస్థితుల్లో బోధనలో కొత్త పద్ధ తులు; 3. విద్యార్థుల్లో సృజనాత్మక నైపుణ్యాలు–ఉపాధ్యాయుల చొరవ; 4. ప్రభుత్వపరంగా తీసుకోవాల్సిన చర్యలు–సమ్మేళన తీర్మానాలు పేరుతో నాలుగు విభాగాలుగా చర్చ సాగనుంది. వాటిని పరిశీలించి ఎంపికైన వారికి సమయం కేటాయించనున్నట్లు పరిషత్తు ప్రధాన కార్యదర్శి డా. జె.చెన్నయ్య పేర్కొన్నారు.

## విష వాయువుపై దర్యాప్తు చేపట్టాలి: ఎమ్మెల్యే జి.సాయన్న



అస్వస్థతకు గురైన విద్యార్థినీలను పరామర్శిస్తున్న ఎమ్మెల్యే సాయన్న తదితరులు

కంటోన్మెంట్, నవంబర్18 ప్రభాతవార్త: మారేడ్‌పల్లి కస్తూర్బా గాంధీ జూనియర్ కళాశాలలో అస్వస్థతకు గురైన ఇంటర్ విద్యార్థినీలకు మెరుగైన వైద్యసేవలు అందించేందుకు ప్రత్యేక చొరవ తీసుకుంటున్నామని కంటోన్మెంట్ ఎమ్మెల్యే జి.సాయన్న తెలిపారు. కళాశాలలో విషయ వాయువు వ్యాపించడానికి గల కారణాలు ఏమిటో సమగ్ర విచారణ జరుపాలని ఎమ్మెల్యే సాయన్న పోలీసులకు, అగ్నిమాపక సిబ్బందికి ఆదేశాలు జారీ చేశారు. ల్యాబ్‌లో నుంచి ఏదైనా కెమికల్ కారణంతోనా, గ్యాస్‌తోనా, విష వాయువు వ్యాపించడానికి గల కారణాలపై సమగ్ర విచారణ జరుపాలని పోలీసులకు ఎమ్మెల్యే సాయన్న, మెడికల్ చైర్మన్ డాక్టర్ ఎర్రోళ్ల శ్రీనివాస్ సూచించారు. విష వాయువు వ్యాపించడంలో కళాశాల యాజమాన్యం నిర్లక్ష్యం జరిగితే వారిపై చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మోండా డివిజన్ కార్పొరేటర్ కొంతం దీపిక, మెడికల్ అధికారులు డాక్టర్ వెంకటీ, డాక్టర్ ఎసాయి శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపరచడమే ప్రభుత్వ లక్ష్యం



ఎమ్మెల్యే వివేకానంద్‌ను పూలమాలలతో సన్మానిస్తున్న టీఆర్ఎస్ నాయకులు

జీడిమెట్ల, నవంబర్ 18 ప్రభాతవార్త: కుత్బుల్లాపూర్ నియోజకవర్గం గాజుల రామారం డివి జన్ పరిధిలో సుమారు రూ.15.95కోట్లతో అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే కెపి వివేకానంద్ శుక్రవారం శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు. డివిజన్ పరిధిలోని శ్రీరామ్ నగర్ కాలనీ, ఎన్టీఆర్‌నగర్, హెచ్‌ఏఎల్ కాలనీ ఈస్ట్, లాల్‌సాబ్‌గూడ తదితర ప్రాంతాలలో సీసీ రోడ్లు, శ్రీవెన్ ఎన్‌క్లేవ్‌లో నూతనంగా అభివృద్ధి చేసిన పార్కు, చిత్తారమ్మ ఆలయం వద్ద రిటైనింగ్ వాల్‌ను ప్రారంభించారు. అనంతరం శ్రీరామ్‌నగర్‌లో నూతనంగా నిర్మిస్తున్న కమిటీహాల్, చంద్రగిరినగర్, హెచ్‌పీ గ్యాస్ గోదాం నుంచి బంధం చెరువు వరకు వర్షపునీటి నాలా నిర్మాణ పనులు, గాజులరామారంలో ఇండోర్ షటిల్‌కోర్టు, లాలాసాబ్‌గూడ నుంచి బాచుపల్లి వరకు బీటీ రోడ్డు, ఆర్‌కే లేవుట్, విష్ణుప్రియ ఎన్‌క్లేవ్ తదితర ప్రాంతాలలో చేపడుతున్న రోడ్డు, అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. సీఎం కేసీఆర్, మంత్రి కేటీఆర్ సహకారంతో రాబోయే రోజుల్లో నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పరిచి ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతానన్నారు. ఈ కార్యక్రమంలో డిఈఈ రూపాదేవి, టీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, స్థానికులు పాల్గొన్నారు.

## తోకల శ్రీనివాస్‌రెడ్డి నోరు అదుపులో పెట్టుకో..

### టీఆర్ఎస్ అధ్యక్షులు రామేశ్వరం నర్సిహ్మా

నార్సింగి, నవంబర్ 18 ప్రభాతవార్త : బీజేపీ కార్పొరేటర్ తోకల శ్రీనివాస్‌రెడ్డి... నోరు అదుపులో పెట్టుకో.. లేదంటే తీవ్ర పరిణామాలు ఎదర్కోవాల్సి వస్తుందని గండిపేట మండల టీఆర్ఎస్ అధ్యక్షులు రామేశ్వరం నర్సిహ్మా ఆగ్రహం వ్యక్తం చేశారు. శుక్రవారం నార్సింగిలో ఏర్పాటు చేసిన టీఆర్ఎస్ సమావేశంలో ఆయన మాట్లాడుతూ నిరంతరం ప్రజల మధ్యనే ఉంటూ ప్రజల సమస్యలను వేగంగా పరిష్కరిస్తున్న హ్యాట్రిక్ ఎమ్మెల్యే ప్రకాశ్‌గౌడ్‌పై అసత్య ఆరోపణలు చేయడం తగదని సూచించారు. రాజకీయంగా విమర్శించాలి కాని వ్యక్తిగతంగా దూషణలు చేస్తే ఖబడ్దార్ అని హెచ్చరించారు. ఆర్టీఐ కింద సేకరించిన సమాచారం అంటూ కరపత్రాలు, హోర్డింగ్‌లలో తప్పుడు లెక్కలు చూపిస్తూ ప్రజలను తప్పుదోవ పట్టించాలనుకోవడం సిగ్గుచేటన్నారు. బహిరంగ వేదికపై కూర్చొని ఎవరు ఎన్ని నిధులు ఖర్చు పెట్టారో? లెక్క తేల్చుకుందాం రా అని నర్సిహ్మా సవాల్ చేశారు. మూడేళ్ల కాలంలో ఒక్క గండిపేట్ మండలంలోనే రూ.300.కోట్లకు పైగా అభివృద్ధి పనులు జరిగితే కళ్ళకు కనిపించడం లేదా? అని ప్రశ్నించారు. నోటిని అదుపులో పెట్టుకొని మాట్లాడాలని, ఇష్టానుసారంగా మాట్లాడితే తగిన రీతిలో బుద్ది చెబుతామని నర్సిహ్మా స్పష్టం చేశారు.

## నిరుద్యోగ విద్యార్థినీ విద్యార్థులు ప్రేరణతో ఉద్యోగాలు సాధించుకోవాలి

### తెలంగాణ అధికార భాషా సంఘం చైర్మన్ మంత్రి శ్రీదేవి



కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి శ్రీదేవి, గ్రంథాలయ పరిషత్ చైర్మన్ అయాచితం శ్రీధర్, చైర్‌పర్సన్ ప్రసన్న రామ్మూర్తి

చిక్కడపల్లి, నవంబరు 18 ప్రభాతవార్త: పోటీ పరీక్షలకు సన్నద్దమవుతున్న నిరుద్యోగ విద్యార్థినీ విద్యార్థులు ప్రేరణ తీసుకుని ఉద్యోగాలు సాధించాలని తెలంగాణ అధికార భాషా సంఘం అధ్యక్షురాలు మంత్రి శ్రీదేవి అన్నారు. శుక్రవారం అశోక్‌నగర్ నగర కేంద్ర గ్రంథాలయంలో జరుగుతున్న 55వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల ను పురస్కరించుకుని ఏర్పాటు చేసిన కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర గ్రంథాలయ పరిషత్ చైర్మన్ డాక్టర్ అయాచితం శ్రీధర్, గ్రంథాలయ సంస్థ చైర్‌పర్సన్ ప్రసన్న రామ్మూర్తి, కార్యదర్శి పి.పద్మజలతో కలిసి పాల్గొన్నారు. ప్రముఖ విద్యావేత్త, పోటీపరక్షల నిపుణురాలు, సిఎస్‌బి ఐఎఎస్ అకాడమి అధినేత్రి బాలలతచే విద్యార్థినీ విద్యార్థులు పోటీపరీక్షలపై అవగాహన కల్పించే కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయం గ్రేడ్–1 లైబ్రేరియన్ పద్మజ, చంద్రకళ, సుబ్బలక్ష్మి, మదన్మోహన్, ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు శాగంటి అయోద్య, కార్యదర్శి బొల్లం మహేందర్, పేర్షనర్స్ ఉద్యోగుల సంఘం అధినేత కొక్కుల దేవేందర్, కృష్ణారెడ్డి, గ్రంథాలయం ఉద్యోగులు అవినాష్‌రావు, సుకేశ్, మస్తాన్ సాహెబ్, వెంకటేశ్వర్‌రెడ్డి, రామ్మోహన్, వెంకటేశ్‌యాదవ్, కృష్ణారెడ్డి, వరప్రసాద్, నరేందర్, రామారావు, సూర్యప్రకాశ్, అనిత, మహేష్, ముత్యం, శ్రీకాంత్, బిపిన్, అమరావతి, ఉమామహేశ్వరి, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## నేటి దేశవ్యాప్త బ్యాంకు ఉద్యోగుల సమ్మెకు ఎఐటియుసి మద్దతు

సైఫాబాద్, నవంబరు 18 ప్రభాతవార్త: దేశవ్యాప్తంగా అనేక బ్యాంకుల యాజమాన్యాలు యూనియన్‌లతోజరిగిన ఒప్పందాలను అమలు చేయకుండా ఇష్టారాజ్యంగా కార్మికులపై చేస్తున్న దాడికి వ్యతిరేకంగా ఎఐబిఇఎ ఆధ్వర్యంలో దేశవ్యాప్తంగా బ్యాంకు ఉద్యోగులు ఈ నెల 19న ఒక్క రోజు నిర్వహిస్తున్న సమ్మెకు ఎఐటియుసి పూర్తి మద్దతు ప్రకటించింది. యూనియన్ హక్కులపై దాడి చేస్తూ నాయకులను ఒప్పందానికి భిన్నంగా బదిలీ చేయడం యాజమాన్యం అనుసరిస్తున్న తీరును ఎఐటియుసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వి.ఎస్.బోస్ తీవ్రంగా ఖండించారు. యాజమాన్యలు అంగీకరించిన వేతనాలను కొన్ని బ్యాంకులు అమలు చేయకపోవడం వివక్షతతో కూడిన చర్యగా ఆయన వర్ణించారు. యూనియన్‌తో చేసుకున్న ఒప్పందాలను అమల చేయకపోవడం. యూనియన్ నాయకులపై దాడులు చేయడం దుర్మార్గమని ఆయన అన్నారు. బ్యాంకు ఉద్యోగుల పోరాటానికి రాష్ట్ర కార్మిక వర్గం అండగా ఉంటుందన్నారు.

## పరిసరాలను పరిశుభ్రంగా ఉంచండి



స్వచ్ఛ భారత్‌పై అవగాహన కల్పిస్తున్న అమృత

హైదరాబాద్, నవంబరు 18 ప్రభాతవార్త: రాంకీ వార్డ్ ఫీల్డ్ అసిస్టెంట్ భార్గవి ఆధ్వర్యంలో నల్లకుంట డివిజన్ కార్పొరేటర్ అమృత, జిహెచ్‌ఎంసి అధికారి జ్యోతి, సత్యనగర్ ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు శుక్రవారం స్వచ్ఛ భారత్‌పై అవగాన కార్యక్రమాన్ని నిర్వహించారు. సత్యనగర్ నుంచి రత్నానగర్ హనుమాన్ దేవాలయం వరకు నిర్వహించడం జరిగింది. చెత్తాను ఎవరు రోడ్డు మీద వేయరాదని అమృత సూచిం చారు. పరిసరాలు పరిశుభ్రంగా ఉంటే ఆరోగ్యవంతం జీవితాన్ని కొనసాగించవచ్చునని సూచించారు. చెత్త బయట వేస్తే 500 రూపాయలు జరిమానా విధించడం జరుగుతుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో అంబర్‌పేట బిజెపి కన్వీనర్ శ్యామ్‌రాజు, మధు, సురేష్‌యాదవ్, పాతకోటి మహేష్, శ్రవణ్, కిషోర్, క్రాంతి పలువురు బిజెపి నాయకులు పాల్గొన్నారు.

## ట్రాఫిక్ జామ్‌తో గేట్లు తొలగించిన టౌన్‌ప్లానింగ్ అధికారులు



కెపిహెచ్‌బి కాలనీ, నవంబర్ 18, ప్రభాతవార్త : కూకట్‌పల్లి డివిజన్ పరిధిలోని బాలకృష్ణ నగర్ రోడ్డు నుండి జగద్గిరిగుట్ట వెళ్ళే దారిలో గల వడ్డేపల్లి ఎన్‌క్లేవ్ వద్ద తరచూ ట్రాఫిక్ జామ్ కావడంతో ప్రయాణికులు ఇబ్బం దులు పడుతున్నారు. అయితే ప్రయా ణికుల ఇబ్బందులను గ్రహించిన టౌన్ ప్లానింగ్ విభాగం అధికారులు ట్రాఫిక్ అంతరాయానికి గల కారణాలను కనుగొన్నారు. బాలకృష్ణ నగర్‌లో ప్రధానంగా రెండు మూడు చోట్ల గేట్లు ఏర్పాటు చేసుకుని ప్రయాణికులను అనుమతించకుండా చేయడంతో ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తుతున్నట్లు వారి దృష్టికి వచ్చింది. దీంతో శుక్రవారం టౌన్‌ప్లానింగ్ విభాగం ఏఈ సాయికుమార్ జస్వంత్ చందుల ఆధ్వర్యంలో బాలకృష్ణనగర్‌లో ఏర్పాటు చేసిన గేట్లను తొలగించి రోడ్డు సాఫిగా సాగేందుకు ఏర్పాటు చేశారు. ప్రతిరోజు గంటల తరబడి స్థానికంగా ట్రాఫిక్ తీవ్ర అంతరాయం కలిగేదని గేట్లను తొలగించి దారివదలడం వల్ల ట్రాఫిక్ ఇబ్బంది తలెత్తకుండా వాహనాలు సులువుగా రాకపోకలు సాగిస్తున్నాయని ఇందుకుగాను అధికారులకు స్థానిక ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు.

## ముగిసిన యూత్ పార్లమెంట్

కంటోన్మెంట్, నవంబర్18 ప్రభాతవార్త: సికింద్రాబాద్ కంటోన్మెంట్ పికెట్‌లోని కేంద్రీయ విద్యాలయ సంఘటన్ ప్రాంగణంలో నిర్వహించిన 33వ జోనల్ యూత్ పార్లమెంట్ పోటీలు శుక్రవారం ముగిశాయి. ఈ పోటీల్లో మధ్యప్రదేశ్‌లోని చింద్వారా, కర్నాటకలోని బెలగాని, మధ్య ప్రదేశ్‌లోని చద్వార్, మద్రాస్‌లోని ఆవడీలో చదువుతున్న కేంద్రీయ విద్యాలయం చదువుతున్న విద్యార్థులు యూత్ పార్లమెంట్ పోటీల్లో పాల్గొన్నారు. విద్యా, ఉపాధి రంగాల్లో సంస్కరణలు జరుపాలని, అగ్ని పత్ పథకంలో యువతకు సంక్షేమం జరుగాలని, పెట్రోల్, డిజిల్, గ్యాస్ ధరల నియంత్రణ ఉండాలని, మహిళల వివాహ వయసు 21 సంవత్సరాలు నిర్ధారించాలని, సామాన్య మానవునికి కనీస వైద్యం కలిగించాలని, రైల్వే ప్రమాదాల నివారణకు చర్యలు తీసుకోవాలని ఢిల్లీలోని పార్లమెంట్ హాల్‌లో జరిగే విధంగా నిర్వహించారు. ఈ పోటీల్లో 300 మంది విద్యార్థులు పాల్గొన్నారు. ఈ పోటీల న్యాయ నిర్ణేతగా కేంద్ర మాజీ మంత్రి సర్వే సత్య నారాయణ పాల్గొని విజేతలకు బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో కెవి.ఎస్. జాయింట్ కమిషనర్ చందనా మండల్, కార్యదర్శి శారధ, డిప్యూటీ కమిషనర్ ప్రభుదాస్, ప్రినిస్పాల్ రూపేందర్ సింగ్‌లు పాల్గొన్నారు.